KSR02B164 C

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఏప్రిల్ 09, 2017

ENTERED



ఉప్పోయమ్మ ఉప్పు...

కట్టప్ప బహురూపాలు

బాహుబలి చిత్రం తర్వాత ప్రభాస్, రానాల కంటే ఎక్కువ ఫేమస్ అయిపోయాడు కట్టప్ప. ఆ పాత్రకి ప్రాణం పోసింది తమిళ నటుడు సత్యరాజ్. విలన్ రోల్స్‌లో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టిన సత్యరాజ్ వివిధ భాషల్లో నటించిన చిత్రాలు 200కు పైనే. బాహుబలిలో కట్టప్ప కంటే ముందు కొన్ని చిత్రాలు సత్యరాజ్‌కి వైవిధ్య నటుడిగా గుర్తింపునిచ్చాయి. తమిళ సామాజిక సంస్కర్త హేతువాది రామసామి పెరియార్ పాత్రలో సత్యరాజ్ నటించిన చిత్రం 'పెరియార్'. 2007లో వచ్చిన ఈ చిత్రంలో పెరియార్ గెటప్‌లో ఇమిడిపోడమే కాదు ఆ పాత్రకీ ప్రాణం పోశాడు. 'త్రి ఈడియట్స్' తమిళ రీమేక్ 'నాన్‌బన్' చిత్రంలో ప్రొఫెసర్ వైరస్‌గా సత్యరాజ్ నటన హిందీ వర్షెన్‌లో బొమన్ ఇరానీని మించిపోయింది. మరో తమిళ చిత్రం 'నాగరాజ ఛోళన్ ఎమ్.ఎ ఎమ్.ఎల్.ఎ' బాక్సాఫీస్ వద్ద పల్టీకొట్టినా అసలు సిసలైన పొలిటీషియన్ ప్రాతలో అదరగొట్టేసాడు సత్యరాజ్. 'చెన్నయ్ ఎక్స్‌ప్రెస్'లో దృఢమైన నాయకుడిగా, 'మిర్చి'లో మనసున్న ఊరిపెద్దగా ప్రేక్షకులని మెప్పించాడు. 2016లో కొడుకు సిబిరాజ్‌తో కలిసి 'జాక్సన్ ధృవా' కామెడీ హారర్ చిత్రంలో నటించాడు. ఇప్పుడు ఈ కట్టప్ప......బాహుబలిని ఎందుకు చంపాల్సొచ్చిందనేదే అన్ని సినీ పరిశ్రమల్లో చర్చనీయాంశం. బాహుబలి-2 చిత్రం కోసం ప్రేక్షకులు అంతలా ఎదురుచూస్తున్నారంటే నిజానికి ఈ కట్టప్పే కారణం. మరి బాహుబలి -2లో కట్టప్పని చూడాలంటే కొంతకాలం వెయిట్ చేయాల్సిందే!



పెరియార్

KSR02431164
ENTERED



రగ్బీ ఆధారంగా వచ్చిన తెలుగు చిత్రం పేరు 'సై'. ఆ పదమే ఎంత దూకుడుగా ఎంత బలంగా ఉంటుందో. ఈ గేమ్‌లోను మజిల్ పవర్ లారీ వేసుకొచ్చి ఢీకొట్టినట్టే ఉంటుంది. మేన్లీ, మస్కిలినిటీ, హంకీ ఇలా చాలా చాలా పేర్లతో మగరాయుళ్లు జబ్బలు చరుచుకునే స్కోప్‌నిచ్చే ఆట ఇది. ఇంకా మన దేశంలో అంత ఆదరణ లేదు. అటుగా వెళ్లేవారు అంతగా లేరు. విదేశీ క్రీడని చెప్పి వదిలేయడానికి లేదు. ఎందుకంటే ఇప్పుడు మనం చూస్తున్న చాలా క్రీడలు అలాంటివే కదా. రగ్బీపై అంత సాహసాన్ని చేసే మగవాళ్లే తక్కువ ఉంటే మన మహిళా జట్టు మాత్రం ఆసియా పోటీల్లో ఏకంగా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందని ఎంతమందికి తెలుసు. రగ్బీ సెవెన్స్‌లో సత్తా చాటిన క్రీడాకారిణుల విజేత కథే ఇది.

రగ్బీ దుమ్ము లేపుతోంది

నిజానికి మహిళల కన్నా ముందే భారత్ పురుష జట్టు రగ్బీలోకి ప్రవేశించింది. 2001లోనే తెరపైకి తెచ్చారు. వీళ్లు ఎన్నో గేమ్‌లు ఆడేశాక దాదాపు ఏడేళ్ల తర్వాతకు గానీ 2009లో మహిళల జట్టుకు క్రీడాకారిణులు పోగయ్యారు. ఇంత వెనుకబడి ఉన్నా కూడా ప్రత్యర్థుల దుమ్ము దులిపే విషయంలో మాత్రం చాలా ముందుగా బాల్‌ను లైన్ దాటించేశారు. 2012కే మంచి జట్టుగా పేరొచ్చేసింది. లావోస్‌లో రజత పతకం సాధించడంతో దేశ క్రీడా చరిత్రలో ఓ అధ్యాయాన్ని రగ్బీకి ఓపెన్ చేశారు. మొత్తం ఆరు మ్యాచ్‌ల్లో ఫైనల్ తప్ప మిగతా ఐదింటినీ గెలిచి క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్య పరిచారు. ఇప్పటి వరకు గూగ్లీ, కవర్ డ్రైవ్, స్వీప్ లేదా లవ్, వ్యాలీ, స్మాష్ వంటి రకరకాల క్రీడా పదాలకు అలవాటు పడిన భారతీయులకు వింగ్స్, ప్రాప్స్ వంటి పదాలను నేర్పించారు. ఒలింపిక్స్‌లోను రగ్బీ సెవెన్స్‌కు స్థానం కల్పించడం వంటివి ఈ క్రీడకు బూస్ట్ ఇచ్చినా మన ఇండియాలో మాత్రం మహిళల జట్టు విజయమే పెద్ద బూస్టర్ పాయింట్ అయ్యింది. సాధారణంగా రగ్బీలో 15 మంది క్రీడాకారులు ఒక్కో జట్టులో ఆడతారు. దీన్నే తగ్గించి ఏడుగురితో ఆడిస్తారు.

కెప్టెన్ దొరికిందిలా...

ఈ ఫార్మాట్‌లో భారత జట్టుకు నేహ పర్దేశి కెప్టెన్‌గా బాగా రాణిస్తోంది. నేహ ఎనిమిదేళ్లుగా జట్టులో కొనసాగుతోందంటే ఆమె ఎంత ఫిట్‌గా ఉందో అర్థం చేసుకోవచ్చు. రగ్బీలో ఫిట్‌నెస్ మిగతా క్రీడల కన్నా కొంచెం ఎక్కువగానే ఉండాలంటారు. ఎందుకంటే ప్రత్యర్థులను తరచూ ఢీకొనడం, అడ్డుకోవడం, తప్పించుకుని దూకడం వంటివి చేసేపుడు పెద్ద గాయాలే అయ్యే అవకాశం ఉంటుంది. అమ్మాయిలకు ఇలాంటి దెబ్బలతో మిగతా జీవితంలో ఇబ్బందులు ఎదురవుతాయని ఈ ఆటకు దూరంగా ఉంటారని కొందరి ఉద్దేశం. కానీ ఇలాంటి క్రీడలోనే వాళ్లు రాణించడం అద్భుతమే కదా. దేశంలో కొన్ని ప్రాంతాల్లో రగ్బీ క్లబ్‌లున్నా అక్కడ అమ్మాయిల్ని చూడటం కాస్త అరుదే. నేహలాంటి క్రీడాకారులు వచ్చేనాటికైతే మరీ కష్టమే. నేహ జట్టులోకి రావడం కూడా ఓ అరుదైన విషయంగానే జరిగింది. పూనెకు చెందిన నేహ ఒకసారి స్థానిక రగ్బీ జట్టుతో హాంకాంగ్ జట్టు తలపడటం చూసింది. ఆ ఆట ఆమెను ఎంతగా

ఆకట్టుకుందంటే తానూ ఓ రగ్బీ ప్లేయర్ అయిపోవాలన్నంత. ఆటలోని సాంకేతికత, దేహ దారుఢ్యానికి సంబంధించిన అంశాలు ఆమెను టెంప్ట్ చేశాయి. దేహ, మనో బల ప్రదర్శనకు సరైన ఆటగా అనిపించింది. అప్పటికే ఫెన్సింగ్, హ్యాండ్‌బాల్ ఆటల్లో ప్రావీణ్యం సంపాదించింది నేహ. వీటిని కాదనుకుని రగ్బీ మైదానంలోకి అడుగుపెట్టేసింది.

ఆసియా నెం.2

నేహనే కాదు రుచీ శెట్టిలాంటి వాళ్లు ఈ ఆటలో ప్రవేశించేందుకు 'గెట్ ఇన్‌టూ రగ్బీ' అనే అంతర్జాతీయ కార్యక్రమమే కారణం. ప్రస్తుత భారత రగ్బీ జట్టు కోచ్ నాసర్ హుస్సేన్ దాని ద్వారానే జట్టును పోగేయగలిగాడు. ఆయన శిక్షణతో భారత జట్టు ఆసియాలో రెండో స్థానం, ప్రపంచంలో 5వ స్థానంలో (గెట్‌ఇన్‌టూ రగ్బీ లెక్కల ప్రకారం) కొనసాగుతోంది. 2018లో జరిగే జకార్తా ఆసియా గేమ్స్ టైటిల్‌ను కైవసం చేసుకునే దిశలో శిక్షణ సాగుతోంది.

ఆదరణ పెరుగుతోంది

బెంగాల్, ఢిల్లీ, కేరళ, మహారాష్ట్రల్లో రగ్బీ క్లబ్‌లు ఎక్కువవుతున్నాయి. పాఠశాల స్థాయికి రగ్బీని ప్రవేశపెట్టారు. కొన్ని లెక్కల ప్రకారం 61 వేల మంది పురుష, 42 వేల మంది మహిళా క్రీడాకారులున్నారని అంచనా. కేవలం రెండు, మూడేళ్లలోనే ఆ ఆటపై ఆసక్తి బాగా పెరిగింది. ఈ ఆటలోకి వచ్చేందుకు ముఖ్య ప్రతిబంధకం స్పోర్ట్స్ గేర్. జెర్సీలు, ఇతర రక్షక కవచాల వంటివి ఖరీదైనవి. ఇవన్నీ ఉంటేనే ఫీల్డ్‌లోకి అడుగు పెట్టడానికి లేదు. వీటన్నింటినీ దాటుకుంటూ మహిళా జట్టు విజయాలతో దూసుకుపోతోంది. వీరి విజయాలు చాలామంది యువతను ఆకట్టుకున్నాయి. మొన్నామధ్య భువనేశ్వర్‌లోని కళింగ విద్యాలయంలో వీరికి సన్మానం చేస్తే సుమారు మూడు వేల మంది యువతీయువకులు కార్యక్రమానికి వచ్చి హోరెత్తించారు.

ఇండెక్స్

సేవ 3
కథతో బాధ మాయం
స్టార్........4
రింగ్ అయినా స్క్రీన్ అయినా...
నవ్వుల్ పువ్వుల్......... 5
వింత లోకం...........10
ఇక గోళ్లు కొరకరు
సందర్భం............... 11
ఇసుక మింగిన ఊరు
కవిత్వమ్..............14
ఇదేంది నాన్న..!

ఉప్పోయమ్మ.. ఉప్పు...

అట్టమీది కథ...6

నా కళ్లతో - 12
మాయాబజార్‌కి
60 ఏళ్లు

తెలుసా...................15
తొలి రోదసి మనిషి
కథ 16
ప్రోటోకాల్
కొత్త పుస్తకాలు................20
యాభైయేళ్ల కిందటి కథలు
రుచి.....................21
తమలపాకు రసం
బాల నేస్తాలు.............23
లిటిల్ మాస్టర్
పద వికాసం........24

డేరింగ్ లేడీ మోనికా!

మార్చి 26వ తేది నాటి స్నేహ ఫెంటాస్టికల్లీ బ్యూటిపుల్. దానికి చైనాలో హువాషాన్ టీ హౌస్ ఒక్కటి చాలు. కళ్లు తిరగడానికి చాలా ఎత్తైన కొండవాలు బాటలో నడక ప్రయాణం గగుర్పాటు కలిగించింది. కవర్ స్టోరీకి కచ్చితంగా సూట్ అయ్యే ఫీచర్ ఇది. నార్వేలోని ఓ గ్రామంలో పూర్తిగా నాచుతో కప్పబడి వున్న ఇళ్ల చిత్రాలు కనువిందు చేశాయి. వికలాంగురాలైన యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడు మృగం కన్నాహీనం. ప్రయాణాల్లో వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్ల కోసం కృషి చేస్తున్న విరాలి కోరిక నెరవేరాలని కోరుకుందాం. 23 ఏళ్ల మోనికా 12 నెలల్లో 12 ఆఫ్రికా దేశాలను కేవలం లిఫ్ట్ అభ్యర్థనలతోనే కొనసాగించడం చదివి అవాక్కయ్యాం. మోనికా నిజంగా డేరింగ్ లేడీ.

-టి.సత్యనారాయణ మూర్తి , విశాఖపట్నం.

మహానటి సావిత్రి

స్నేహ అట్టమీది కథ 'మహానటి సావిత్రి' చదివించింది. రచయిత సావిత్రి గారి కథను కళ్లకు కట్టినట్టు చేశారు. ఇది చదివి మహానటిపై మరింత అభిమానం పెరిగింది. అందుకే ఈ పుస్తకం మా ఇంటి గ్రంథాలయంలో దాచుకోదగ్గ పుస్తకమయ్యింది. మహానటిపై సినిమా కూడా వస్తోంది. రచయిత చెప్పిన విషయాలన్నీ కవర్ చేస్తే బావుంటుందనిపించింది. ఈ విధంగా వాళ్లు చిత్రాన్ని తీస్తే అది 'మహా చిత్రం' అవుతుంది. స్నేహలో మహానటి గురించి మంచి విషయాలని పరిచయం చేసిన సిబ్బందికి, రచయితకు ధన్యవాదాలు.

-డివిఎస్ శ్రీనివాసరావు, శ్రీకాకుళం.

శెభాష్ ప్రద్యుమ్న

దేశంలో ఏటా 5 లక్షల మంది అమ్మాయిలు అక్రమ రవాణా ఉచ్చులో చిక్కుకుంటున్నారన్న వార్త కలచివేసింది. మిలింద్ సోమన్ నటుడు మాత్రమే కాదు మారథాన్ యోధుడు, మోడల్, బెస్ట్ స్విమ్మర్ కూడా అని తెలుసుకున్నాం. మహానటి సావిత్రికి ఇంటా బైటా తగిలిన గట్టి ఎదురు దెబ్బలు, ఆఖరి దశలో ఆర్థిక ఇబ్బందులకి కళ్లు చెమర్చాయి. ఆర్టిస్ట్ పి.కె మహానందియా స్వీడన్ అమ్మాయి చార్లెట్‌ల మధ్య ప్రేమ సినిమా కథలా సుఖాంతం కావడం సంతోషం. చివరి పుటల్లో అద్భుతమైన పెయింటిగ్ దృశ్యాలు మైమరిపించాయి.

-టి.ఎస్ ఎన్, విశాఖ

కవికోకిల కూసిన వేళ

26వ తేదీ స్నేహ సంచికలో ఉగాదికి సంబంధించి చక్కటి కవితలతో పాటు, ఒకప్పటి ఉగాదిని కళ్లకు కట్టినట్టు చేసిన అట్టమీది కథ కవికోకిల కూసిన వేళ సింప్లీ సూపర్. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కల్ని నాటడమే కాదు ఎన్నో ఏళ్ళనాటి మొక్కల్ని బతికించుకోవడమూ అవసరమే. దశాబ్దాలుగా నేలనంటిపెట్టుకొని వున్న వృక్షాలని మానవ అవసరాల కోసం తొలగించకుండా వాటిని తరలించడం అభినందనీయం. చివరి అట్టపై పచ్చునిల్లు, అభిమాని మనసులో రెజీనా, కోల్‌కతా ప్రయాణమిలా బాగున్నాయి.

ఎస్. అర్చన, విజయవాడ

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4,
ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

కథా నిలయం
శ్రీకాకుళం
ENTERED

కథతో బాధ మాయం

తనకున్న రోగం కన్నా సూది మందు పిల్లల్ని ఎక్కువ బాధపెడుతుంది.. భయపెట్టేస్తుంది. ఇక శస్త్ర చికిత్స అంటే అమ్మో..! పూజ అవయవ లోపాలతో పుట్టిన చిన్నారి. ట్రీట్‌మెంట్ కోసం ఎక్కువ సమయం ఆస్పత్రిలోనే అనే విషయం ఆ పాపను చాలా భయపెట్టేసింది. బడిలోని స్నేహితులు కనిపించి చాలా రోజులైంది. ఇదో ఆందోళన. తనని చూసేందుకు అప్పుడప్పుడూ వచ్చిపోతుండే బంధువులూ కొన్ని రోజులకి రావడం మానేశారు. అప్పుడు ఆ చిన్నారి మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది. ఆ బెరుకు హృదయానికి సాంత్వన కలిగించాలంటే ఏం చేయాలి. ఆమెకు ఆస్పత్రి ఫరవాలేదనిపించేందుకు ఏం చెప్పాలి. ఇది ఒక్క పూజ సమస్య మాత్రమే కాదు ఆస్పత్రికి వెళ్లడమంటే చాలా మంది పిల్లలు భయపడుతుంటారు. వీరికి ఓ మంచి కథ ఎంతో ఆకట్టుకునేలా చెబితే ఎలా ఉంటుంది. పూజకైతే బానే ఉంది. వారు కథ చెప్పినా చాలామంది పిల్లలకూ బానే ఉంది. అందుకే కథల పుస్తకాల్ని వ్యాన్‌లో వేసుకొచ్చేస్తోంది 'స్టోరీస్ ఆన్ వీల్'.

ఆస్పత్రిలో రోజుల తరబడి గడపడానికి ఎవరూ ఇష్టపడరు. పెద్దలకే చికాకుపెట్టే ఈ విషయం చిన్నారుల్లో మరింత అసహనం, విసుగు, ఒంటరితనాన్ని పెంచుతోందని కొన్ని సర్వేలు తేల్చాయి. ఇలాంటి ఇబ్బందినే రాహుల్ వర్మ చవిచూశాడు. పిల్లల వార్డ్‌లో చిన్నారుల మానసిక ఆందోళన గురించి తెలుసుకున్నాడు. పిల్లల్ని సముదాయించేందుకు తల్లులు ఏవేవో విషయాలు, కథలు చెబుతూ ముద్ద తినిపించే ప్రయత్నాలు గుర్తొచ్చాయి. సూది మందు వేసేపుడు నర్సులు నీ పేరేంటి.. నువ్ చాలా బాగున్నావ్... బుగ్గలు కొరికేయనా... అంటూ పిల్లల్ని డైవర్ట్ చేసే సంగతులూ బానే తెలుసు. మరి దీన్నే దీర్ఘకాలం ఆస్పత్రుల్లో ఉండే పిల్లల ఇబ్బందిని

తగ్గించేందుకు ఎందుకు ఉపయోగించకూడదనే ఆలోచన చేశాడు. కథల పుస్తకాల ద్వారా చిన్నారులని వత్తిడి నుంచి బయటపడేయాలనుకున్నాడు. అలా 2009లో 'స్టోరీస్ ఆన్ వీల్స్' ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది.

కన్నీటి కథే...

ఢిల్లీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ కోర్స్‌లో చేరాడు రాహుల్. అక్కడే తనకి తులికా పరిచయమయ్యింది. ఇద్దరి మధ్య పరిచయం పెరిగింది. గ్రాడ్యుయేషన్ పూర్తవగానే ఇద్దరూ వివాహం చేసుకున్నారు. అప్పటికి వీరి వయసు 22 ఏళ్లు. తొలి సంతానం లావణ్య తర్వాత 2006 అర్జునుదయ్ జన్మించాడు. తమకి మరో సంతానం కలిగిందనే ఆనందం కంటే ఉదయ్ వివిధ లోపాలతో పుట్టడం వారిని కలచివేసింది. ఉదయ్ ఆరోగ్య పరిస్థితికి వారు బాధపడ్డారు కానీ భయపడలేదు. తనకి పూర్తి వైద్యాన్ని అందించాలనుకున్నారు. పదకొండు ఆస్పత్రుల్లో వైద్యం అందించారు. తొమ్మిది సర్జరీల అనంతరం తను కోలుకుంటాడనుకున్నారు. అయితే జీర్ణవ్యవస్థలో నీటిని బైటికి తీసుకువచ్చే కొలన్ పనిచేయకపోవడంతో కృత్రిమ విధానాన్ని అమర్చారు. ఇలా ఉదయ్‌తో పాటు తల్లిదండ్రులూ ఆస్పత్రిలోనే ఎక్కువ సమయం గడిపారు. ఇది రాహుల్‌ని చాలా ఇబ్బందికి గురిచేసింది. పిల్లల వార్డ్‌లో ఉండడంతో చిన్నారుల సమస్యలు రాహుల్‌కి బోధపడ్డాయి. వారిలో ఒత్తిడి, అసహనం, చిరాకుని తగ్గించేందుకు కథలు చెప్పడం, కథల పుస్తకాలని చదివించడం మొదలు పెట్టాడు. 2009లో ఢిల్లీలోని ఓ ఆస్పత్రి చిల్డ్రన్స్ వార్డులో ఉదయ్ ఫౌండేషన్ పేరుతో స్టోరీ టెల్లింగ్ ప్రోగ్రామ్‌కి బీజం పడింది. వినోదంతో పాటు పిల్లల మానసిక స్థితిలోనూ ఈ ప్రోగ్రామ్ మార్పు తెచ్చింది. కళాశాల విద్యార్థులు, గృహిణులే కాదు పెద్ద స్థాయి అధికారులు, కొందరు సినీ తారలు ఈ ప్రోగ్రామ్ కోసం పనిచేసేవారు. సినీ నటుడు రన్‌బీర్ కపూర్, డిసిపి ఎచ్‌జిఎస్ ధలివాల్, క్రికెటర్ యువరాజ్ సింగ్, ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్‌దేశాయ్ ఇలా ఎంతో మంది ప్రముఖులు వలంటీర్లుగా పనిచేశారు.

చిన్నారుల్లో చిరునవ్వుని నింపుతూ వికాసాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్న ఉదయ్ ఫౌండేషన్ కార్యాచరణలో భాగంగా 2012లో 'స్టోరీస్ ఆన్ వీల్స్' అనే ప్రాజెక్ట్‌ని ప్రారంభించింది. ఢిల్లీలోని వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో ఔట్ పేషెంట్స్ విభాగంలో వుండే చిన్నారుల కోసం కథల పుస్తకాలు, బొమ్మలు, బహుమతులనందించేం దుకు వచ్చే వ్యాన్ కోసం ఎదురుచూస్తుంటారు. ముదురు ఆకుపచ్చ రంగులో వుండే 'స్టోరీస్ ఆన్ వీల్స్' వ్యాన్ రాకని దూరం నుంచే పిల్లలందరూ గుర్తుపట్టేస్తుంటారు. రోజంతా ఆస్పత్రి వాతావరణంలో గడుపుతూ ఆటపాటలకి దూరమవుతున్న చిన్నారుల్లో కథలు చెప్పడం, బొమ్మలు వేయించడం వంటివి ఉత్సాహాన్నే కాదు వ్యాధితో పోరాడే ధైర్యాన్ని అందిస్తున్నాయి. 'స్టోరీస్ ఆన్ వీల్స్' వ్యాన్‌కి సరదాగా రంగులద్దింది కూడా చిన్నారులే. ఈ వ్యాన్ నెలకి 600పైగా చిన్నారులని పలకరిస్తోంది. వారి కోసం పుస్తకాలు, బొమ్మలని వివిధ పాఠశాల స్వచ్ఛంద సంస్థల నుంచి సేకరిస్తుంది ఉదయ్ ఫౌండేషన్. ఈ ప్రాజెక్ట్ కోసం రాహుల్‌తోపాటు వలంటీర్లు కృషి చేస్తున్నారు. పటిష్టమైన తమ బృందంతో 'స్టోరీస్ ఆన్ వీల్స్'ని మరింత ముందుకు నడిపించడంతోపాటు సొంతగా ఒక ఆస్పత్రిని ప్రారంభించాలనుకున్న రాహుల్ ఆశయం నెరవేరాలని మనమూ కోరుకుందాం. ✦



రింగ్ అయినా స్క్రీన్ అయినా...

ఓ కిక్ బాక్సర్ ఎంత బలంగా వెండి తెరకు పంచ్ ఇచ్చింది చూడాలంటే రితిక సింగ్ కెరీర్‌ను సినిమాగా వీక్షించాలి. ఆమె మీద సినిమానే వచ్చేంత స్కోప్ ఉందో లేదో గానీ ముందు ఆమె సినిమాల్ని చూస్తే చాలు ఆమేంటో ఓ పిక్చర్ వచ్చేస్తుంది. మిక్సడ్ మార్షల్ ఆర్టిస్ట్ అయిన రితిక బలమైన కథ గురించి కొన్ని విశేషాలు.

థానేలో పుట్టి పెరిగిన రితికకు చిన్నప్పటి నుంచే మార్షల్ ఆర్టిస్ట్ అవ్వాలనే కోరిక ఉండేదట.

- కళ్యాణ్‌లో కేసీ గాంధీ ఇంగ్లిష్ స్కూల్‌లో చదివింది.
- ఏడేళ్ల వయస్సుకే ఆమె కిక్ బాక్సింగ్, కరాటే తండ్రి వద్ద శిక్షణ తీసుకుంది. బ్లాక్ బెల్ట్ సాధించింది.
- పదిహేడేళ్లకే అంతర్జాతీయ ఎంఎంఏ పోటీల్లో పిన్నవయస్సు క్రీడాకారిణిగా అడుగుపెట్టడమే కాదు ఈజిప్ట్‌కు చెందిన అయా సాబెర్‌ను ఓడించి భారత్ ప్రస్థానాన్ని ప్రారంభించింది.
- 2009 ఏసియా ఇండోర్ గేమ్స్‌లో భారత్ తరపున ప్రాతినిథ్యం వహించింది.
- మిక్సడ్ మార్షల్ ఆర్ట్స్‌లో ఆమె వియత్నాం, ఇరాన్, పోర్చుగల్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో విజయాలు కైవసం చేసుకుంది.
- ఆ తర్వాత సూపర్ ఫైట్ లీగ్‌లోను పోరాడింది. మోకాలి గాయం కారణంగా ఆమె రింగ్ నుంచి కొన్ని రోజులు విరామం తీసుకుంది. ఆ తర్వాత వందలాది బౌట్‌లూ ఉన్నాయి.
- 2013లో ఈ లీగ్ అడ్వర్టైజ్‌మెంట్ సుధా కొంగర చూశారు. ఓ బాక్సర్ కథ మీద చిత్రాన్ని తెరకెక్కించాలన్న ఉద్దేశంతో ఉన్న ఆమెకు రితికనే కరెక్ట్ అనిపించింది.
- 2016లో వందమందికి పైగా అథ్లెట్లను, యాక్టర్లను స్క్రీన్ చేసి చివరకు రితికను రాజ్ కుమార్ హిరానీ లీడ్ రోల్‌కు ఎంపిక చేసుకున్నారు. హిందీలో 'సాలా ఖడూస్', తమిళ్‌లో 'ఇరుది సుత్రు'గా వచ్చిన ఈ సంచలనాత్మక చిత్రంలో అలా అవకాశం దక్కింది.
- ఈ ద్విభాషా చిత్రంలో మాధవన్‌తో కలసి నటిస్తే దీన్నే తెలుగులో వెంకటేష్ జోడీగా 'గురు'గా తీశారు.
- 'ఇరుది సుత్రు'లో నటనకు గాను 63వ జాతీయ చిత్రోత్సవ వేడుకల్లో ప్రత్యేక గౌరవం దక్కింది.
- 29వ టోక్యో అంతర్జాతీయ చిత్రోత్సవానికి కూడా ఎంపికైందీ చిత్రం.
- మణికంఠన్ 'ఆనందవన్ కట్టలై'లోను ఆమె నటించింది.
- పి.వాసు 'శివలింగ', 'వనంగముడి' వంటి ప్రస్తుతం తమిళ చిత్రాలతో బిజీబిజీగా ఉంది.
- 'శివలింగ'లో లారెన్స్‌తో కలసి నటిస్తోంది. అరవింద్ స్వామితో కలసి ఓ యాక్షన్ థ్రిల్లర్‌కు పనిచేస్తోంది.
- విజయశాంతి తరహాలో ఓ యాక్షన్ హీరోయిన్‌గా ఎదిగేందుకు మంచి స్కోపున్న నటిగా మార్కు వేయించుకుంటోంది.
- ఐఫా ఉత్తమ డెబ్యూగా జాతీయ అవార్డును అందుకుంటున్న సమయంలో 'నేను కిక్‌బాక్సర్‌ను... భారత్ తరపున పోరాడతాను..' అని, తన గురువైన తండ్రికి కృతజ్ఞతలంటూ ప్రసంగించి శభాష్ అనిపించుకుంది.
- టామ్‌బాయ్ ఫ్యాషన్‌ను ఎక్కువ ఇష్టపడే రితిక తన స్టైలింగ్‌ను తానే చూసుకుంటుంది. వస్త్రధారణ, మేకప్, తలకట్టు ఇలా అన్నింటిలోను అదరగొట్టేస్తోంది. ఇంట్లోనే కాదు సినిమా ఈవెంట్లకూ తానే రెడీ అవుతుంది.
- శక్తివంతంగా ఉండటమంటేనే తనకు ఇష్టం. సాటి యువతుల్ని అలానే ఉండాలని ఆ మధ్య మహిళా దినోత్సవం సందర్భంగా 'స్టే స్ట్రాంగ్, స్టే ఫియర్‌లెస్, స్టే యాంబిషియస్ అండ్ బీ యూ' అన్న తన నినాదం వేలాదిమందికి నచ్చింది.
- ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు కిక్ బాక్సింగ్ పోటీల్లోను ఇరగదీస్తోంది. ఇటీవలే వాకో జాతీయ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో అడుగుపెట్టింది. బాక్సింగ్ రింగే ఆమె సొంతిల్లని ప్రకటించింది.
- సినిమా స్క్రీన్ మీద బాక్సింగ్ రింగ్‌లోనే కాదు నిజ జీవితంలోను చాలా ఎనర్జిటిక్‌గా ఉంటుంది రితికా. కాలేజ్ ఈవెంట్లకు సరదాగా వెళ్లి మాట్లాడే రితికా మొత్తం కళాశాల విద్యార్థుల్ని తన ప్రసంగంతో భావవ్యక్తీకరణ తీరుతో ఓ ఊపు ఊపేసిన సందర్భాలున్నాయి. ఆమెను ముద్దుగా లిటిల్ పవర్‌హౌజ్ అని పిలుచుకుంటున్నారు అభిమానులు.
- నేటి యువత ప్రతినిధిగా కనిపించే రితికా అద్భుతమైన కొటేషన్లను తన జీవితానికి అన్వయించుకుంటూ అభిమానులకు పంచుతూ ఉత్తేజితుల్ని చేస్తుంటుంది.

శ్వేత



నవ్వుల్ - పువ్వుల్

పెళ్లి కానుక

సునీల్ : కానుకగా కారు ఇస్తే కానీ మన పెళ్లి చేయనని మా నాన్న చెప్పాడు.

అనీలా : బోడి కారెందుకు? మా నాన్నతో చెప్పి రైలే ఇప్పిస్తా......మీ నాన్నని ట్రాక్ వేయించుకోమని చెప్పు..!

ఈ చెవి-ఆ చెవి

టీచర్: చింటూ ఏంటి లెసన్ చెపుతుంటే చెవిలో దూది పెట్టావ్??

చింటూ : ఈ చెవితో విన్నవి ఆ చెవిలో నుంచి బయటికి పోకుండా టీచర్....!!

టీచర్ : ఆ.....

ఇంకా ఐదు

రంగారావు : ఏంటయ్యా...పొద్దున్నుంచీ చూస్తున్నా ఇంకా ఈ బస్టాప్‌లోనే వున్నావ్... ఏ బస్సు ఎక్కాలి??

వెంగళప్ప : మా వూరెళ్లే బస్సు నెంబర్ 40 అన్నారు. ఇప్పటికి ముప్పై ఐదే వచ్చాయి. అందుకే వెయిట్ చేస్తున్నా....

కవరింగ్

చంటి : అమ్మా నేను స్కూల్‌కి వెళుతున్నా ఒక టవల్ ఇవ్వు..

అమ్మ : స్కూల్‌కెళుతుంటే టవలెందుకురా....??!

చింటు : అంటే ..... ఈ రోజు మా ప్రోగ్రెస్ కార్డ్ ఇస్తారు. మార్కులు తక్కువొస్తే నాన్న నా మొహం చూపించొద్దన్నాడు.... ఒక వేళ తక్కువొస్తే టవల్ ముఖంపై వేసుకొని వద్దామని!

కిసుక్కు



టీచర్ : ఈ చార్టులో త, తాలు ఎక్కడున్నాయో గుర్తించు.

టింకూ : తాతలు ఇంట్లో వుంటారు. ఈ చార్టులో ఎందుకుంటారు టీచర్....??!

క్లీనింగ్

శ్రీను, సుబ్బు, చంటి ఒక రెస్టారెంట్‌కి వెళ్ళారు

సుబ్బు : ఒరేయ్ శ్రీను ఏం చేస్తున్నావ్‌రా అక్కడ.... త్వరగా చెయ్యి కడుక్కుని రా....

శ్రీను :చేయి కడుక్కునే బేసిన్‌ని శుభ్రంచేస్తున్నా రా!....

సుబ్బు : అది నువ్వెందుకు క్లీన్ చేయడం??...

శ్రీను : అంటే ఇక్కడ 'వాష్' బేసిన్ అని రాసుంటేనూ....

సుబ్బు : ఆ....

చేతి రాత

సుబ్బారావు : వురేయ్ చింటూ.....ఈ పెన్ను రాయట్లేదు ఏం చేశావ్??..

చింటు : ఇందాక గోడ మీద బానే రాసింది నాన్నా!!

కిసుక్కు సిత్రం

ఆగు తమ్ముడూ.. చెప్పింది వినూ..!

నాకు నచ్చిన చిత్రం ఇల్లస్ట్రేటర్ : ఇగోర్ మురోస్కీ

సేకర్త - పి. బాలు, గుణదల

ఉప్పోయమ్మ ఉప్పు...

అట్టమీది కథ

మీ కోసం ఈ విషయం ఉప్పందిస్తున్నాం. ఉప్పు తక్కువైనా ఎక్కువైనా ముప్పే అనే విషయం కాదిది. ఉప్పు తిన్నాం కాబట్టి ఉప్పు రైతుల జీవన చిత్రం గురించే ఉప్పందించేది ఈ వారం. అలాగే ఉప్పును ఆరోగ్యానికి ఉప్పెన కాకుండా చూసుకోవడం గురించి కూడాను. ఉప్పోయమ్మ ఉప్పు అంటూ వివరాలు.. విశేషాలు.. జాగ్రత్తల బస్తాను మోసుకొస్తోందీ వారం అట్ట మీది కథ.

- ఆర్.శ్రీనివాసరావు, కొత్తపట్నం

సెల్: 9951148102

సముద్రంలోని ఉప్పుకి చెట్టు మీద మామిడికి రుచి ఎలా కుదిరిందోగానీ వాటి కాంబినేషనే ఈ వేసవి కాలానికి ఓ బండ గుర్తు అయ్యి కూర్చుంది. ఉప్పులేని పప్పు తింటే ఏమి తినకుంటే ఏమి అని రాజుల కాలం నుంచే లొట్టలు వేసే విషయంలో ఏదో తగ్గిన ఫీలింగూ. ఎండలో తిరిగితే లవణాలు కోల్పోయి వడదెబ్బ లాగి కొడుతుందని కాస్త ఉప్పేసుకుని మజ్జిగ తాగమని పెద్దల మాటలూ. ఇలా ఉప్పుకు ఆరోగ్యానికి, పాకశాస్త్రానికి పెద్ద కథే ఉంది. ఈ కథ కన్నా ఇంకా పెద్ద బతుకు కథా ఉప్పు పరిశ్రమలో కనిపిస్తుంది. శ్రమతో ఉప్పుదేలిన శరీరాలు, ఎండల తీవ్రతతో ఉప్పు రాలిన దేహాలు, రోజు కూలీలో ఉప్పు కరిచిన ప్రాణాలు వీటి జీవిత పోరాటానిదే ఆ పెద్ద కథ. ఇది కథ కాదు జీవితం. ఉప్పు పని కార్మికుల జీవిత చిత్రం, ఉప్పు ఎలా మన కూరల్లోకి మన నోట్లోకి వస్తుందనే విషయంతో పాటు అలా దేహంలోకి వెళ్లాక లవణం ఏం చేస్తుందనేది ముఖ్యమే. అందుకే ఈ రెండూ విషయాల్ని ఉప్పోయమ్మ ఉప్పు అంటూ చదివేయండి.

ఉప్పు ఊళ్లు

తీర ప్రాంతాలలో వరి సాగు చేసే భూములు, సారవంతమైన నేలతో పాటు సాగునీటి వసతి సౌకర్యాలు చాలా తక్కువగా ఉంటాయి. ఈ ప్రాంతాలలో ఎక్కువగా సన్నకారు, చిన్నకారు రైతులు ఉంటారు. ఇక్కడ తమ జీవనయానం కొనసాగించేందుకు వీలుగా ఉన్న భూముల్లో ప్రత్యామ్నాయంగా ఉప్పుకొఠార్లు సాగు చేస్తున్నారు. తవుడు భూములు కావడంతో వేరే పంటలు

పండించేందుకు వీలుకాక తరతరాలుగా ఈ ప్రాంత వాసులు ఉప్పు సాగుపై ఆధారపడ్డారు. మన రాష్ట్రంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అధికంగా ఉప్పు సాగు చేస్తున్నారు. జిల్లాలోని కొత్తపట్నం మండలంలోని వీరంగుంట, మోటుమాల, కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలంలోని కనపర్తి, ఉప్పుగుండూరు, చినగంజాం మండలంలోని పెద గంజాం, చినగంజాం, శింగరాయకొండ మండలంలో ఊళ్లపాలెం, పాకల, బింగినపల్లితో పాటు నెల్లూరు జిల్లాలోని అల్లూరు

మండలంలోని బొబ్బులపల్లి, ఇసుకపల్లి, రామతీర్థం గ్రామాల్లో సాంప్రదాయ పద్ధతులతో పాటు నూతన విధానాలతో ఉప్పును సాగు చేస్తున్నారు.

ఉప్పుకీ దాహం..!

ప్రతి ఏడాదీ డిసెంబరులో రైతులు ఉప్పు సాగుకు ఉపక్రమిస్తారు. ప్రధానంగా నీటి లభ్యతపైనే ఉప్పు సాగు ఆధారపడి ఉంది. బోరు పాయింట్ల ద్వారా నీటి వసతిని సమకూర్చుకుంటారు. సుమారుగా 250 నుంచి 300 అడుగుల లోతులో బోరును వేస్తారు. కొందరు నీటి కోసం విశ్వ ప్రయత్నం చేసి బోర్లు పడకపోవడంతో ఖర్చులు భారమై దిగాలు పడిన సందర్భాలు కోకొల్లలు. ఒక బోరు పాయింటు వేసేందుకు పైపులు, కూలీల ఖర్చులు సుమారు రూ.75 వేలు అవుతాయి. పొలాన్ని చదును చేసి సాదా ఎక్కాలు, పంటమడి - ఎడమడి, నీటి నిల్వ చేసే గంజేరు (రిజర్వాయర్)ను నిర్మిస్తారు. కొన్ని ప్రాంతాలలో రీ-మోడల్ మడులు పద్ధతుల్లో, పంట కాలువ - మురికి కాలువలను వేరువేరుగా చేసి సాగు చేస్తారు. రీ-మోడల్ మడులలో ఎడమడి ఉండదు. నీటి నిల్వ అధికంగా ఉండే విధంగా గంజేరును నిర్మించి కట్ట వేస్తారు. ప్రథమంగా అచ్చుకట్టును నిర్మిస్తారు. బురదగా ఉన్న మడిని కూలీలతో తొక్కించడం, చదును పరచడం, మళ్ళీ తొక్కడం (ఆరుదల తొక్కుడు) నిర్వహిస్తారు. ఆ తర్వాత నీటిని వదిలి మడులను పలకలతో రుద్ది, ఉప్పు కల్లు కనిపించగానే వాటిని ఊడుస్తారు. మడిని పంట తొక్కుడుగా కూలీలతో తొక్కిస్తారు. అప్పుడు ఆ మడులపై ఇసుకను వెదజల్లి పంటకు సిద్ధపరుస్తారు. బోరు నీటిని రిజర్వాయర్‌లోకి పంపింగ్ చేసి ఏడు రోజుల పాటు సూర్యరశ్మి తాకే విధంగా ఉంచుతారు. తదుపరి రిజర్వాయర్ నుంచి ఎడమడికి నీళ్లను వదిలి, రెండు రోజుల పాటు ఆ మళ్లలోనే నీళ్ళను ఉంచి పంట మడికి మూడు నాలుగు అంగుళాల పరిమాణంలో నీటిని విడుదల చేస్తారు.

వేసవిలో మరీ అవసరం

వేసవి సీజన్లో శరీరంలో చెమట రూపంలో ఎక్కువ శాతం ఉప్పు బయటకు వెళ్లిపోతుంది. సోడియం క్లోరైడ్ లోపిస్తుంది. అందువల్ల ఎండల్లో వడదెబ్బ తగిలిన వారు, నీళ్ల విరేచనాల వల్ల శరీరంలో ద్రవాలు కోల్పోయిన వారు. ఒక్కోసారి మరణించే పరిస్థితికి చేరువవుతారంటే అది కేవలం శరీరంలో నీళ్లు తగ్గడం వల్లనే కాదు. ఆ నీరు తగ్గినందువల్ల ప్రతి అవయవానికి అవసరమైన ఉప్పు(సోడియం క్లోరైడ్) అందకపోవడం వల్లనే. అందుకే వేసవిలో డీ-హైడ్రేషన్‌కు గురైన వారికి కేవలం నీళ్లు తాగించడం మాత్రమే గాక అందులో చిటికెడు ఉప్పు, చారెడు పంచదార వేస్తారు. పై కండిషన్‌లో కొందరు లవణాలు పుష్కలంగా ఉండే కొబ్బరినీళ్లని తాగిస్తారు. ఇక ఇలాంటి వారికి ఇచ్చే చికిత్సలో భాగంగా రక్తనాళం నుంచి సెలైన్ ఎక్కించే ప్రక్రియలో అందులోఉండే పోషకాల్లో నీరు, ఉప్పు అత్యంత ముఖ్యమైనవి. ఎందుకంటే ఉప్పులోని సోడియం శరీరంలోని నీటిపాళ్లను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది.



వేసవి వారం..

పంట మడిలో నుంచి తొలి రోజుల్లో ఎనిమిది నుంచి పది రోజుల వ్యవధిలో వేసవికాలంలో ఆరు నుంచి ఏడు రోజుల వ్యవధిలో ఉప్పు పంట లభిస్తుంది. పండిన పంటను మడుల నుంచి మధ్యలో ఉన్న గట్టుపైకి లాగి రాశులు చేస్తారు. అక్కడి నుంచి మెరక ప్రదేశానికి కూలీల మోత ద్వారా చేరవేస్తారు. ఒక ఎక్కాం మోతకు ఏడు నుంచి ఎనిమిది మంది కూలీలు అవసరమవుతారు. ఇందుకు ఆడ మనిషికి రూ.150, మగవారికి రూ.300 కూలీ చెల్లిస్తారు. ఉప్పును మడుల్లో నుంచి బయటకు తీసేందుకు ఉప్పుతీత పనులకు ఎక్కువగా మగవారే అవసరమవుతారు.

దళారుల దోపిడీ

ఏ పంటకైనా నిర్దిష్ట ధర ఉంటుంది. ఉప్పు పంటకు మాత్రం ఈ అవకాశం ఉండదు. వ్యాపారులు, మధ్యవర్తుల ప్రమేయం అధికంగా ఉంటుంది. ఉప్పు పనులు సాగు చేసేందుకు పెట్టుబడిగా కొంత మొత్తానికి రైతులకు వ్యాపారులు అందిస్తారు. దీంతో వారికి కష్టాలు ప్రారంభమవుతాయి. వ్యాపారుల, దళారుల గుప్పెట్లోకి రైతులు వెళ్లిపోవడంతో వారు నిర్దేశించిన ధరలకు మాత్రమే రైతులు తమ పంటను విక్రయించాలి. వ్యాపారులంతా సిండికేట్‌గా మారి ఈ దందాను నడిపిస్తున్నారు. ఖర్చులు తగ్గకపోయినా, ధరల ఒడిదుడుకులు మాత్రం రైతులను వెంటాడుతూనే ఉంటాయి. రైతును ధర ఎంతని అడిగినప్పుడు మీ అవసరాలకు సరిపడే డబ్బును ఇస్తున్నాం, తీసుకెళ్లండి అని రూ.రెండు వేలు, రూ.మూడు వేలు చేతిలో పెట్టి

పంపిస్తున్నారు. ధర విషయమై నిలదీసినా ప్రయోజనం లేని దుస్థితిలో రైతాంగం ఉంది. వ్యాపారులు తమకు తోచినప్పుడు రెండు నెలలకోసారి ధరను నిర్ణయిస్తారు. అధిక ధర వస్తుందని ఆశ పడినప్పటికీ వారు రేటు కట్టే విధానాన్ని చూసి రైతులు నిరాశకు లోనవుతున్నారు. కొందరు యంత్రాల ద్వారా గళ్ల ఉప్పును పిండి చేసి, మన రాష్ట్రంలోని తోళ్ల పరిశ్రమలకు, కొబ్బరి చెట్లు విస్తారంగా ఉన్న గోదావరి జిల్లాలో విక్రయిస్తున్నారు. గళ్ల ఉప్పును మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలకు వ్యాపారులు రవాణా చేస్తారు. ప్రకాశం జిల్లాలో చినగంజాం, నెల్లూరు జిల్లాలో అల్లూరు మండంలోని ఇసుకపల్లి, బొబులపల్లి ప్రాంతాల్లో అయోడిన్ సాల్టును తయారు చేస్తారు. తయారైన వాటిని ప్యాకింగ్ ద్వారా మార్కెట్‌కు తరలిస్తారు.

పరిశ్రమ హోదా

ప్రభుత్వం ఉప్పు సాగును వ్యవసాయం కింద కాక పారిశ్రామికంగా గుర్తించి విద్యుత్‌ని టారీఫ్ ప్రకారం సరఫరా చేస్తున్నారు. యూనిట్ ఖరీదు రూ.4.65గా నిర్ణయించారు. ఒక ఎక్కాం సాగుకు విద్యుత్ బిల్లు నెలకు రూ.1,500 నుంచి రూ.2,000 వరకు వస్తుంది.

ఖర్చులు అధికం

నెల రోజుల సాగుకు ఒక లారీ ఉప్పు సుమారుగా 18 టన్నులు తీస్తారు. దీని వ్యయాన్ని పరిశీలిస్తే నెల మొత్తం మీద మోత కూలీలకు రూ.4,500 ఖర్చవుతుంది. ఉప్పు తీసినందుకు కూలీలకు నెల మొత్తం మీద రూ.ఆరు వేలు, విద్యుత్ బిల్లుతో కలిపితే సుమారు రూ.12 వేలు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఒక లారీ ఉప్పును విక్రయించిన రైతుకు ఉప్పు క్వాలిటీని అనుసరించి రూ.12 వేల నుంచి రూ.13 వేల వరకు వస్తుంది. వేసవిలో పంట నలుమూలల నుంచి రావడంతో ధర తగ్గిపోతుంది. కూలీల ఖర్చులు మాత్రం యథాతథం. కొంతమంది వ్యాపారులు, పెద్ద రైతులు తమ పంటను నిల్వ చేసుకుని అక్టోబర్, నవంబర్లలో విక్రయాలు ప్రారంభిస్తారు. తమ ఖర్చులు పోను కొద్దిపాటి లాభాలకు అమ్ముతుంటారు. ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ లారీ, ట్రాక్టర్ డ్రైవర్లకు, కూలీలకు ఉపాధి లభిస్తుంది. పారిశ్రామిక హోదా ఇచ్చి ఉప్పు టారీఫ్‌ని తగ్గించాలని, రవాణా సౌకర్యాలు కల్పిం చాలని, నీడ షెడ్‌లు నిర్మించాలని, మరు గుదొడ్డి వసతులు కల్పించాలని కోరుతున్నారు. బ్యాంకు రుణాలు వంటివి కల్పిస్తే మనింటి వంటకు ఉప్పు అందించే రుచికి ఢోకా ఉండదు.

ఇవే పనిముట్లు

- చెక్కలతో తయారైన పలకలు
- ఇనుప ఊసలతో తయారైన దంతులు
- ఉప్పు మోసేందుకు సిల్వర్ బెసిన్‌లు
- నీటిని వదిలేందుకు యాలక పుల్ల (కర్ర పుల్ల)

ఇదీ ఉప్పు రైతు బతుకు

తరాలు మారుతున్న తలరాతల్లో ఎలాంటి మార్పు లేకుండా గానుగెద్దు సామెతలాగా ఉప్పు రైతుల పరిస్థితి ఉంది. ఎప్పటి నుంచో తమకు లభించిన ఉప్పు కొటారు భూమిని సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను అరకొర సంపాదనతో పోషిస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో తమ బిడ్డలకు మంచి భవిష్యత్తు కల్పించాలని ప్రయత్నించి వైఫల్యం చెందుతున్నారు. కుటుంబ పోషణ నిమిత్తం ఉప్పు కొటారి పనులకు తమ పిల్లలను కూడా వెంట బెట్టుకుని వెళ్తున్నారు. చిన్నతనం నుంచే ఉప్పు కొటారు సాగు పనులు అలవాటు చేస్తున్నామని అంటున్నారు. తాము పెద్దగా చదువుకోక పోయినా

అయోడైజ్డ్ ఉప్పు

అయోడిన్ కలిసిన ఉప్పునే ఆయోడైజ్డ్ ఉప్పు అంటారు. అయోడిన్ అనేది ఒక సూక్ష్మపోషక మూలకం. ఇది లోపిస్తే గాయిటర్ వంటి అనారోగ్యాలు తప్పవు. మానసిక ఎదుగుదల మీద కూడా ప్రభావం చూపుతుంది. ఈ అయోడిన్ లోపాన్ని సరిచేయడానికి ఉప్పుతో దీనిని కలిపి అయోడైజ్డ్ ఉప్పుగా అందుబాటులో ఉంచుతారు. అయితే ఈ అయోడైజ్డ్ ఉప్పు కొన్నప్పుడు, ఆ ప్యాకెట్ పై నవ్వుతున్న సూర్యుడు గుర్తు తప్పక ఉండాలి. తయారు చేసిన తేదీ నుంచి ఆరు నెలల లోపలే ఉపయోగించాలి. కొన్న వెంటనే ప్యాకెట్లోని ఉప్పును మూత గట్టిగా ఉన్న డబ్బాలలో నిల్వ చేసుకోవాలి. మూతలేని పాత్రలో ఉంచితే వాతావరణంలోని వేడిగాలికి అందులో ఉండే అయోడిన్ ఆవిరి అయిపోతుంది. తడి, తేమ, వేడికి దూరంగా గాలి చొరబడని బిగుతు మూతగల ప్లాస్టిక్, గాజు, చెక్క, పింగాణీ పాత్రలలో అయోడైజ్‌డ్ ఉప్పును నిల్వ ఉంచాలి. కొంతమంది ముడి ఉప్పును నీటిలో కడిగి శుభ్రపరచి వంటల్లో వాడుతారు. అయితే ఇలా కడగడం వల్ల దానిలో ఉండే అయోడిన్ కరిగి నీటిలో కొట్టుకుపోతుంది. మనం తినే ఉప్పు ఎక్కువగా వంట చేసేటప్పుడు వాడుతుంటాము. వంట చేసేటప్పుడు కొంత మొత్తంలో కొంత అయోడిన్ పోతుంది. అయితే అది ఉప్పు యొక్క స్వచ్ఛత, వంట విధానాలపై ఆధారపడి ఉంటుంది. వంటకం తయారయ్యి, దించిన తరువాత అయోడైజ్డ్ ఉప్పును కలపాలి. ఈ సూచనలను పాటించటం ద్వారా అయోడైజ్డ్ ఉప్పులోని అయోడిన్ ఆవిరి అయిపోకుండా ఉంటుంది. దీంతో అయోడిన్ లోప రుగ్మతల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. పేద, గొప్ప తారతమ్యాలు లేకుండా, అయోడిన్ లోపం వలన అనారోగ్యాలు ఎవరికైనా రావచ్చు. కనుక అందరూ అయోడైజ్డ్ ఉప్పును వాడాలి. పాలిచ్చే పశువులు తినే గ్రాసంలో అయోడైజ్డ్ ఉప్పు కలిపితే ఎంతో మంచిది. ఆ పశువులు, వాటి సంతతి ఆరోగ్యం బాగుండడమేగాక అవి ఇచ్చే పాలలో కూడా అయోడిన్ ఉంటుంది.

కొంచెం కొంచెంగా..

చిన్నపిల్లలకు కొంచెం కొంచెంగానే ఉప్పు ఇవ్వాలి. ఎందుకంటే శరీరానికి అందాల్సిన సోడియం ఉప్పు ద్వారానే అధికంగా లభిస్తుంది. వారి వయసుని బట్టి ఎంత వరకు ఉప్పు వాడొచ్చో వివరాలు చూడండి.

1-3 ఏళ్ల పిల్లలకు -రోజుకు 2 గ్రాములు
4-6 ఏళ్ల పిల్లలకు - రోజుకు 3 గ్రాములు
7-10 ఏళ్ల పిల్లలకు-రోజుకు 5 గ్రాములు
ఉప్పు 11 ఏళ్ల వయసు దాటిన పిల్లలకు... రోజుకు 6 గ్రాముల ఉప్పు కావాలి.

ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి తాము వాడాల్సిన ఉప్పును మోతాదుని నిర్ణయించుకొని, దాన్ని పరిమితికి మించకుండా తీసుకుంటే ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

ఎక్కువైతే

తినే ఆహారంలో ఉప్పు మోతాదు మించి పోతే విపరీతమైన దాహం ఉంటుంది. అంతే కాదు.

కిందినుంచి అపానవాయువు రూపంలో గ్యాస్ బయటకు (బ్లోటింగ్) పోతుంది. శరీరారోగ్యానికి ఏ మాత్రం మంచిది కావు

తక్కువైతే

తీసుకున్న ఆహారం ద్వారా, వాతావరణ మార్పుల వల్ల శరీరంలో ఉప్పు తక్కువైతే సోడియమ్ పాళ్లు తగ్గిపోతాయి. దీంతో చాలా అనారోగ్య లక్షణాలు ఏర్పడతాయి. తీవ్రమైన అలసట (ఫెటీగ్) తలనొప్పి, కండరాలు బిగుసుకుపోవడం (మజిల్ క్రాంప్స్) హైపోనేట్రీమియా కండిషన్ (ఆహారంలో ఉప్పు విపరీతంగా తగ్గడం వల్ల ఏర్పడే హైపోనేట్రీమియా అన్న కండిషన్) వల్ల ఒక్కోసారి ఐసీయూలో చేరి చికిత్స తీసుకోవాల్సిన అవసరం వస్తుంది.

ఉప్పందించే కిడ్నీలు

శరీరంలో ఉప్పు తగ్గినప్పుడు, ఆ పరిస్థితిని గుర్తించి చక్కబెట్టే బాధ్యత మూత్రపిండాలది. శరీరంలో ఉప్పు తగ్గినట్లుగా కిడ్నీలకు 'ఉప్పందుతుంది'. దాంతో అవి తమ బాధ్యతను మొదలుపెడతాయి. శరీరంలోంచి మూత్రం ద్వారా ఉప్పు బయటికి పోకుండా అడ్డుకుంటాయి. అలా అవసరమైనదాని కంటే ఎక్కువగా ఉన్న ఉప్పును తమ వద్ద నిల్వ చేసి ఉంచి శరీరానికి అందిస్తుంటాయి. అదే శరీరంలో ఉప్పు పాళ్లు పెరగగానే మళ్లీ యథావిధిగా మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. అందుకే చాలామందిలో ఉప్పు పాళ్లు తగ్గినా అప్పుడప్పుడూ పొరబాటునో, లేక వాళ్లు బయటతినే పదార్థాల్లో లభ్యమైన ఉప్పును జాగ్రత్త చేసి శరీరానికి అందిస్తూ మూత్రపిండాలు ఆ కొరత తీరుస్తుంటాయి. చాలా వరకూ ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలో స్వాభావికంగానే ఉప్పు ఉంటుంది. అంటే మాంసంలో, కూరగాయల్లో, పాలకు సంబంధించిన పదార్థాలైన డెయిరీ ఉత్పత్తుల్లో ఉప్పు ఉంటుంది. బ్రెడ్ పీసెస్ రెండింటిలో సహజంగా 296 మి.గ్రా. ఉప్పు ఉంటుంది.

అందుకే చాలామందిలో ఉప్పు అంతగా అందకపోయినా శరీరంలో ఉండే ఈ రక్షణ వ్యవస్థ వల్ల వారికి ప్రమాదం జరగదు. ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ. అయితే కొందరిలో 'సోడియమ్ సెన్సిటివిటీ' అనే గుణం ఉంటుంది. ఆ గుణం ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. వీరు కొద్ది మోతాదులో ఉప్పు తీసుకున్నా వారిలో రక్తపోటు పెరిగి అది గుండె జబ్బులకు, పక్షవాతానికి, కిడ్నీ సమస్యలకు, హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీయవచ్చు.

వారు కూడా చదివి ఉద్ధరించేది లేదంటూ, ఉన్నత చదువులు చదివించాలంటే తగిన ఆర్థిక స్తోమత లేదని చదువును మానిపిస్తున్నారు. కొద్దిపాటి కొటారి భూమిలో సాగు పనులకు కూలీలకు అదనంగా డబ్బులు చెల్లించలేమనే భావనతో తమ పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టి పని వాళ్లుగా మార్చుకుంటున్న దైన్యం వీళ్లది. ఉప్పు కొటార్లని అప్పగించి తల్లిదండ్రులు తమ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారు. ఉన్న కొద్దిపాటి భూమిని సాగు చేస్తూ సరైన గిట్టుబాటు ధరలు లేకుండా పోవమే కాకుండా పెట్టుబడికి అవసరమైన మూల ధనం లేనందున దళారుల, వ్యాపారుల కబంధ హస్తాలలో నలిగిపోతున్నారు. ఎండలో పనిచేయడం రాత్రీ పగలూ అనే తేడా లేకపోవడంతో విపరీతమైన ఒత్తిడి, శ్రమకు లోనవుతుంటారు. అర్ధరాత్రి రెండు గంటల నుంచే పనులు మొదలవుతుంటాయి. అలాగే మిట్ట మధ్యాహ్నం కూడా పని ఎక్కువ ఉంటుంది. పదుల ఎకరాల విస్తీర్ణంలో కనుచూపు మేరన చెట్టనేది కనిపించదు. అతిశ్రమ చేసి కాసేపు ఎండ నుంచి తప్పించుకోడానికి నీడ అనేది ఉండదు. బరువు పని కూడా. బడలిక తీర్చుకోడానికి మద్యాన్ని ఆశ్రయించి జీవితాల్ని మరింత సమస్యల్లోకి నెట్టుకుంటున్నారు. తాగుడుకి



ఫొటోలు : బాబీ

బానిసై దుర్భర పేదరికం అనుభవిస్తున్న కూలీలున్నారు. ఈ మహమ్మారి వీరిని నీడలా అంటి పెట్టుకుని పీల్చి పిప్పి చేస్తోంది. ఎక్కువగా ఉప్పు పోగేసుకున్న గాలి, ఆవిర్లు ఎగదన్నే ప్రాంతంలో అత్యంత వేడిమి పరిస్థితుల్లో పనిచేయడం వల్ల ఎన్నో వ్యాధులకు గురవుతున్నారు. నేత్ర, ఉదరకోశ సంబంధ వ్యాధులు ఎక్కువ.

అవగాహన లేదు

సాల్ట్ డిపార్ట్‌మెంటు ఉన్నప్పటికీ అది ఎక్కడ ఉందో, రైతు ప్రయోజనాలకు ఏ మేరకు ఉపయోగపడుతుందో సంబంధిత శాఖ విధి విధానాలు ఎలా ఉన్నాయో తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారు. ఉప్పు సాగు ప్రకృతి అనుకూలతపై ఆధారపడి ఉంది. వేసవి కాలంలో మాత్రమే ఉప్పు కొటారు పనులు ముమ్మరంగా సాగుతాయి. అప్పుడప్పుడు వర్షాలు కురవడం మేలో తుపాన్‌లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వారు నష్టపోతున్నారు. మళ్లీ పనులను మొదటి నుంచి ప్రారంభించాల్సి ఉంటుంది. ఇటువంటి సమయాల్లో ప్రభుత్వం సంబంధితసాల్టు డిపార్టుమెంటు రైతులకు చేయూతనిస్తే ప్రయోజనం కలగుతుంది. సాల్టు కమిషనర్ కార్యాలయం జైపూర్‌లోను, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం కాకినాడలో, చినగంజాం, కనపర్తి ప్రాంతాల్లో సాల్టు ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలు ఉన్నాయి.

బీమా కూడా అందదాయే...!

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఉప్పు రైతులకు వారి ఉత్పత్తులకు రక్షణ కల్పించేందుకు బీమా సౌకర్యం లేదు. బీమా కంపెనీల నియమ నింబంధనలకు అనుగుణంగా నిల్వ ప్రదేశాలు వాటికి తీసుకుంటున్న రక్షణ చర్యలు, సరైన గోదాములు లేకపోవడంతోనూ, రైతులు వినియోగించే 2-హెచ్‌పి, 3-హెచ్‌పి మోటార్లకు సరైన షెడ్లు లేనందు వల్ల బీమా సౌకర్యం కల్పించలేమని అధికారులు అంటున్నారు. సంబంధి త అధికారులు స్పందించి రైతులకు అవస రమైన టువంటి రుణాలు, ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సులభ పద్ధతుల్లో అందేలా చూడడం, సాధారణ ఉప్పును అయోడిన్‌గా మార్చేందుకు తగిన యంత్రాలు, రుణ పరపతి కల్పించాల్సి ఉంది.



ఎంత నలుపో..!

అతి నల్లనిదేదో చెప్పండి. కష్టం కదూ. అయితే వాంటా బ్లాక్ అనే పదం గుర్తుంచుకోండి ఎందుకంటే ఇదే ప్రపంచంలోనే అత్యంత నల్లనైనది. యూకేకు చెందిన నానో సిస్టమ్స్ మూడేళ్లుగా దీన్ని అభివృద్ధి చేసింది. అప్పటి నుంచి కళాకారుల్ని, శాస్త్రవేత్తల్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. దీనితో కోటింగ్ వేసిన ఏ వస్తువునైనా మనం గుర్తుపట్టలేం. అదంతా కూడా ఏదో 2-డి మరకలా కనిపిస్తుంది. ఈ పదార్థంలో నానో పరిమాణంలోని నిలువు గొట్టాలు దాని మీద పడే కాంతిని 99.96 శాతం వరకు గ్రహిస్తాయి. అందుకే అది అంత నల్లగా కనిపిస్తుంది. ఏదన్నా ఓ ప్రత్యేకమైన కోణం నుంచి చూస్తే కానీ నిజానికి అక్కడ ఓ 3డీ వస్తువు ఉందని తెలుసుకోలేం. ఈ పదార్థాన్నే మరింత అభివృద్ధి చేసి మరింత నల్లగా చేశారు. ఈసారి యూవీ స్పెక్ట్రోమీటర్లకు అందలేదు దీని వివరాలు. ఓ లేజర్‌ను దీని మీద వేస్తే దాని కాంతిని మింగేసింది. మన భారతీయ కళాకారుడు అనీష్ కపూర్ దీని మీద ఇష్టం పెంచుకున్నాడు. దీని వెనుక ఉండి అదృశ్యం అయిపోవచ్చని జోక్‌లు కూడా పేలుస్తున్నాడు. స్టువార్ట్ సెంపుల్ అనే మరో కళాకారుడు అనీష్‌కు ప్రత్యర్థి. ఆయన 'ది పింకెస్ట్ పింక్' వర్ణ పదార్థాన్ని తయారుచేసి అది అనీష్‌కు ఇవ్వలేదు. అందుకే అతి నల్లని నలుపుని ముందే అనీష్ చేతిలోకి తీసుకున్నాడు. ఇదంతా పక్కనబెడితే కృష్ణ బిలాల తర్వాతే ఇదే అత్యంత నల్లనైనదని గొప్పలు చెప్పుకుంటోందా సంస్థ.

కుదరదు కప్పు కాఫీ...

మనం రోజుకు 300 మిల్లీ గ్రాముల వరకూ కెఫెన్‌నూ తీసుకోవచ్చని అంతర్జాతీయ ఆహార వివర సంస్థ చెబుతుంది. కానీ ఈ కాఫీని 12 ఔన్సులు తీసుకుంటే ఏకంగా 702 మిల్లీ గ్రాముల కెఫెన్ మీ శరీరంలోకి చేరిపోతుంది.

అంటే రాత్రి నిదుర పట్టడమే కాదు ఎక్కువ సేవిస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అందుకే దీనికి 'బ్లాక్ ఇన్‌సోమ్నియా' అని పేరు పెట్టారు. దీన్ని గతేడాది దక్షిణాఫ్రికాకు చెందిన సీన్ క్రిస్టాఫార్ తయారుచేశారు. ప్రపంచంలోనే అత్యంత స్ట్రాంగ్ కాఫీని అందించేశాడు. రోబొస్టా వంగడానికి చెందిన కాఫీ గింజల్ని ప్రత్యేకమైన పద్ధతిలో ప్రాసెస్ చేశారు కానీ అసలు రహస్యం మాత్రం చెప్పడం లేదు సీన్. గతేడాది జూన్‌లో కేప్‌టౌన్ రెస్టారెంట్‌లలో దర్శనమిచ్చిన ఈ కాఫీ ఏడాది చివరికల్లా 22 దేశాల మెనూ కార్డుల్లోకి చేరిపోయింది. ఆన్‌లైన్ అమ్మకాల్లోను ముందుంటోంది. ఏడాది తిరక్కుండానే ఐదారు టన్నుల కాఫీని అమ్మేశామని ఆ కంపెనీ గొప్పలు పోతోంది కూడా. స్విట్జర్‌ల్యాండ్‌లోని ఓ ల్యాబ్‌లో దీన్ని లిక్విడ్ క్రొమటోగ్రఫీ ద్వారా పరీక్షించి చూస్తే కిలోకు 17.5 గ్రాముల కెఫెన్ ఉందని తేలింది. 'డెత్ విష్' అనే దీని ముందు కాఫీ రకాన్ని నాలుగు గ్రాముల అదనపు కెఫెన్‌తో వెనక్కు తన్నేసింది. కెఫెన్‌ను కాఫీ గింజలకు అదనంగా కలిపి చేసే 'హోడ్ ఫీ' కాఫీని కూడా ఇది మించిపోయింది. అయితే కప్పు కాఫీలో కెఫెన్ విషయంలో మాత్రం ఆస్ట్రేలియాలోని విస్కస్ కాఫీ కేఫ్ అందించే '...కిక్కర్‌కే ఓట్లు ఎక్కువ పడుతున్నాయి. ఏదేమన్నా ఎక్కువ మొత్తంలో కెఫెన్ ఉన్న కాఫీ ఆరోగ్యానికి ప్రమాదకరమని... తాగేపుడు జాగ్రత్త అని... కొన్ని కాఫీ తాగుబోతుల సంస్థలు హెచ్చరిస్తున్నాయి కూడా. తాపీగా కాఫీ తాగకుండా ఏంటో ఈ గోల...!

ఇక గోళ్లు కొరకరు

గోళ్లు కొరుక్కోవడం ఓ మానసిక సమస్యను సూచిస్తుందంటారు. కొందరికేమో అదో దురలవాటు అంటారు. ఏదన్నా నలుగురిలో గోళ్లు కొరుక్కుంటూ కూర్చోవడం ఏమంత బాగోదు. అందుకే

అలా చేయకుండా ఉండేందుకు ఓ గోళ్ల రంగును తెచ్చేశారు. ప్రాసెక్కో పాలిష్ అనే ఈ గోళ్ల రంగును నిజంగానే ఆ మద్య పానీయంతో చేస్తారు. ఇటాలియన్ వైన్ రుచుండే ఈ పాలిష్ వేసుకుంటే గోళ్లను కొరక్కుండా వాసన చూస్తూ ఆగిపోతారట. వీటిని నాలుకకు అంటించుకున్నా ఏం కాదట. ఎందుకంటే ఇది ప్రపంచంలోనే తొలి ఎడిబుల్ నైల్ పాలిష్. కానీ రుచి బాగుంటుంది కదా అని బాటిల్ ఎత్తేస్తే ఇబ్బందే. మత్తునిస్తోంది కదా అని రకరకాల పానీయాల్ని తాగేసేవాళ్లున్న చోట ఎంత పెద్ద అక్షరాలతో 'నో' చెప్పినా వినరే. ఏమైనా ఇక గోళ్లు కొరకరేమో గానీ ఇంకోరకంగా ఇబ్బందిగా కనిపిస్తారు.



ఇసుక మింగిన ఊరు

వజ్రాలను అన్వేషిస్తూ జర్మన్లు నమీబియా ఎడారిలో ఓ ఊరు కట్టేశారు. ఆ తర్వాత ఆఊరిని ఇసుక మింగే సింది. ఓ ఘోస్ట్ టౌన్‌గా మిగిలిపోయింది. ఇప్పుడది పర్యాటక ప్రాంతంగా మారిపోయింది. ఫొటోగ్రాఫర్లకు, సినిమా వాళ్లకు బెస్ట్ స్పాట్‌గా తయారైంది. కోల్మానోస్కప్ గురించి ఈ వారం వివరం.

సరిగ్గా వందేళ్ల క్రితం అంటే 1908లో ఈ ఊరి ప్రస్థానం మొదలైంది. జకారియాస్ లెవాలా అనే వ్యక్తి రైల్వే లైన్ వేసే కార్మికుడిగా ఈ ప్రాంతంలో పనిచేస్తున్నాడు. ఒకరోజు అతడి కాలికి ఓ రాయి అడ్డు తగిలి పడిపోయాడు. తీరా చూస్తే అది ప్రత్యేకంగా కనిపించింది. ఆ రాయిని తీసుకెళ్లి రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆగస్ట్ స్టాచ్‌కు ఇచ్చి ఏంటని అడిగాడు. అది వజ్రమని తేలడం, అక్కడ అలాంటి రాళ్లు చాలా ఉన్నాయని గుర్తించడం అంతే ఆ ప్రాంతానికి వజ్రాల అన్వేషకులు తరలివచ్చారు. అది కూడా కుటుంబాలతో. అలా కొన్ని గుడారాలు ఆ తర్వాత ఓ ఊరు ఎడారిలో రూపుదిద్దుకుంది. దాని వైభవం నాటికి 1300 మంది జనాభా ఉండేవారు. వజ్రాల అమ్మకం ద్వారా బానే డబ్బు రావడంతో జర్మన్ ఆర్కిటెక్చర్ ఆఫ్రికన్ ఎడారి ప్రాంతంలో తళుకులీనింది. మయ సభల్ని పోలే క్వాయింట్ హోమ్‌లు, ఆస్పత్రులు, థియేటర్లు, బాల్ రూమ్‌లు, పవర్ స్టేషన్, కేసినోలు, ఐస్ ఫ్యాక్టరీలు ఇలా గొప్ప పట్టణంగా వెలుగొందింది. ఆఫ్రికాలోనే మొదటి ట్రామ్ తిరిగింది కూడా ఇక్కడే. దక్షిణ భూగోళార్ధంలో తొలి ఎక్స్-రే స్టేషన్‌ను నిర్మించిందీ ఇక్కడే. ల్యూడెరిట్జ్‌కు రైల్వే లైన్ ఉండేది. 120 కి.మీ. దూరం నుంచి మంచినీటిని తెచ్చి ఇక్కడి ట్యాంకుల్లో నిల్వ చేసుకుని వాడేవారు. యూకలిప్టస్, రోజా పూలతో ఇళ్ల ముందు లాన్‌లు ఏర్పాటు చేసుకునేవారు. దాదాపు 1000 కేజీల వజ్రాల్ని ప్రపంచానికి అందించిన ఊరిది.

వెలవెలబోతూ...

తొలి ప్రపంచ యుద్ధం వరకు ఈ ఊరి ప్రభ ఆఫ్రికాలోని మిగతా ప్రాంతాలకు అసూయ కలిగించేది. యుద్ధం తర్వాత వజ్రాల గిరాకీ బాగా తగ్గిపోయింది. ఇక్కడి వాటికన్నా మరో ప్రాంతంలో పెద్దవైన వజ్రాలు దొరకడంతో ఈ పట్టణం కాంతులు తగ్గిపోయాయి. ఈ ఊరికి 270 కి.మీ. దూరంలో ఆరెంజ్ నది వద్ద ఆ ప్రాంతం ఉండటంతో అటుగా వలసలు మొదలయ్యాయి. చుట్టూ ఎడారే ఉండటం, ఆదాయం బాగా తగ్గి వనరులు కొరత పడటం, ఉపాధి లేమి వంటి అనేక కారణాలతో1954 తర్వాత ఈ ఊరు దాదాపు ఖాళీ అయిపోయింది. మరికొన్ని ఏళ్లు గడవక ముందే మనిషి కనిపించలేకుండా అయ్యింది. నిర్మానుష్యమైన ఈ ప్రాంతంలో చివరకు మిగిలింది అందమైన రంగురంగుల ఇళ్లు వాకిళ్లే. నిర్వహణ లేక వీధుల్లోను సందుల్లోను చివరకు ఇళ్లలోను ఇసుక దండెత్తింది. చాలా ఇళ్లను ఇసుక మింగేసింది. వాతావరణంలోని మార్పుల వల్ల ఇసుక తీవ్ర గాలులు ఎక్కువయ్యాయి. ఒకే రోజులో ఈ ఊరిలోని ఒక భాగం పూర్తిగా కప్పబడొచ్చు లేదా మరో ప్రాంతం ఇసుక నుంచి బయటపడొచ్చు. అందువల్లే ఎప్పుడూ చూడని రూపాల్లో, తీరుల్లో ఈ ఊరు దర్శనమిస్తుంటుంది. పూట పూటకూ మారిపోయే ఊరి చిత్రాన్ని చూసేందుకు సాహస యాత్రికులు... దాని వైచిత్రిని చిత్రాల్లో బంధించేందుకు ఫొటోగ్రాఫర్లు వస్తుంటారు. చిత్రాల్లో అరుదైన పెయింటింగ్‌ల్లా కనిపించే ఈ ఊరి తీరుని సినిమావాళ్లు కూడా బానే వాడేస్తుంటారు. పలు హాలీవుడ్ చిత్రాలు ఇక్కడ షూటింగ్‌లను జరుపుకుంటాయి. 'ది కింగ్ ఈజ్ అలైవ్', 'డస్ట్ డెవిల్', 'ది మాంటిస్ ప్రాజెక్ట్' అనే చిత్రాల్లో దీన్ని బాగా తెరకెక్కించారు. దీని పూర్వ ప్రభను గుర్తు చేసుకునేందుకు వజ్రాల గని సంస్థ ఒకటి 1980లో ఇక్కడో మ్యూజియాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఊరిని చూసేందుకు పబ్లిక్‌కు అనుమతించినా ఇది నిర్బంధ ప్రాంతంలో ఉండటంతో పర్యాటకులు ముందుగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలి.











మాయాబజ

తెలుగు సినిమా అడుగులు వే
నేర్చుకుని....పాటలు పాడుకుం
రోజుల్లో సినిమా ఓ కళ.....'వా
వ్యాపారం తోడయ్యింది.....'వా
రూపాంతరం చెందింది. తెలు
బట్టకట్టి స్వతంత్రంగా బతుకు
నారాయణ స్వామి వారి ఆధీన
వాహిని స్టూడియోస్‌ని నాగిరె
అందిపుచ్చుకున్నారు. ఆ రోజు
సంస్థని బతికించుకోవాలి...ఏ
ప్రేక్షకులు కలకాలం గుర్తుంచు
సమయంలో ఆవిర్భవించిన కథ



'శశిరేఖా పరిణయం' (1936) మాయాబజార్ ట్యాగ్‌లైన్‌తో వచ్చింది గాని జనరంజకంగా లేదు. ఎందుకో చక్రపాణి గారికి ఆ కథ మీద మక్కువ. చక్రపాణి మాట మీద నాగిరెడ్డికి అపారమైన నమ్మకం. ఒక్క మాటలో చెప్పాలంటే నాగిరెడ్డి, చక్రపాణిల శరీరాలు వేరయినా ప్రాణం ఒక్కటే. వాళ్లది ఒకేమాట...ఒకే బాట..ఒకే గమ్యం. అందుకే ఇన్ని విజయ వంతమైన చిత్రాలు చేయగలిగారు. ఇంత గొప్ప విజయవంతమైన పయనం ఒక్కటై చేసి చరిత్రని సృష్టించగలిగారు. తెలుగులో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన చిత్రంగా మాయాబజార్‌ని మలిచారు.

ఇందులో ఏముంది?

'మాయాబజార్' చిత్రాలలో 'మాయ' వుంది....మత్తు వుంది...గమ్మత్తు వుంది. అదే ప్రేక్షకుల్ని మైకంలో పడేసింది. ఆ హ్యాంగోవర్ యింకా తగ్గలేదు. మరో నాలుగు పదుల వసంతాలు వుంటుందన్నా ఆశ్చర్యపోనక్కర్లేదు.

మాయాబజార్ ఎలా పుట్టిందంటే...

నాగిరెడ్డి, చక్రపాణి, పింగళి, కె.వి.రెడ్డి కమలాకర కామేశ్వరరావు, మార్కస్ బార్ట్లే, లింగమూర్తి, సంగీతం, యస్.రాజేశ్వర రావు, ఘంటసాల మాస్టారు ఇటువంటి మేధావులు మేలుకలయికతో పుట్టింది. అప్పుడు పుట్టిన ఈ 'మాయాబజార్' అనే పసిపాపకి ఇప్పుడు 60 ఏళ్లు!. మాయాబజార్ షష్ఠి పూర్తి



జరుపుకుంటోంది.(ఎవరూ ఆ ఊసెత్తకపోయినా)కథ కావాలి. పాండవులు వుండకూడదు. కథలో చమక్కులుండాలి. చక్రపాణి మాటల్లో... థియేటర్లో సినిమా చూస్తున్నా ప్రేక్షకుల్ని మూడుగంటలు మైకంలో పడేయాలి. ఇంటికొచ్చి ఆలోచించుకుంటే చెప్పుకోడానికి నెలరోజులు సరిపడా సమాచారం వుండాలి. పాటలు ప్రతిదీ ఆణిముత్యంలా వుండాలి. పండిత పామర జనాల నాల్కల మీద నానాలి. వెరసి నటీనటులు గానీ సాంకేతిక నిపుణులు గానీ ఈ సినిమాకి పూర్ణాయుష్షునివ్వాలి. ఇదే నాగిరెడ్డి, చక్రపాణి లక్ష్యం. ఈ లక్ష్యంలోంచి పుట్టుకొచ్చిన కథే మాయాబజార్. సన్నివేశాల రూపకల్పనలో చక్రపాణి గారి మ్యాజిక్ కనిపిస్తుంది. చక్రపాణి గొప్ప దార్శనికుడు...ఎంత గొప్ప దార్మినికుడు అంటే ఆ రోజుల్లో టీ.వి(శాటిలైట్)లైవ్ చూపించాడు. దానికి ప్రియదర్శిని పేరుపెట్టాడు. ఘటోత్కచుడు రూపకల్పన అదే. ఘటోత్కచుడి పాత్రని పరిచయం చేస్తూ... ఓ కొండమీద కాలు మోపితే... బండ విరిగి పడుతుంది. హిడింబి పాత్రకి ఓ ప్రయోజనం వుంటుంది. అదే శశిరేఖా అభిమన్యుల వివాహం. బలరామకృష్ణులు లీలావతి, సుభద్రలు....వారి బలహీనతలూ వారి బలాబలాలు, దుర్యోధనుడు, శకుని, లక్ష్మణ కుమారుడు వీరి దురహంకారం...లేకితనం...ఇవన్నీ కలగలిపి, అభిమన్యుడూ శశిరేఖల ప్రణయం చాలా తమాషాగా చూపించాడు. సన్నివేశాల రూపకల్పనలో ఇల్లుగా చూపించి ఫ్లోర్‌లోనే అందమైన నందనం సృష్టించి....లాహిరి లాహిరి..లాహిరిలో పాట ప్రేక్షకుల చేత పాడించాడు. మాయాబజార్‌లో వెన్నెల విహారానికి వెళ్లిన మూడు జంటల్ని ఎవరైనా మరిచిపోగలరా? అలాగే ఘటోత్కచుడి 'వివాహభోజనంబు' పాట ...ఫలహారాలూ...పిండివంటలు... ఇప్పటికీ కళ్లముందు మెదులుతూ వుంటుంది. ఈ సన్నివేశాలు అతికినట్లుండవు. అంతర్భాగంగా వుంటాయి. పడుగు పేకల్లా ....కల్నేతలా కలిసి పోతాయి. అదే చక్రపాణి చమక్కు. కథగా చెప్పుకోడానికి పెద్దగా ఏమీ వుండదు. ఏమీ లేదు కదా అని ఆలోచిస్తే ప్రతి ఫ్రేమూ ఆకర్షించేదే...
ఆలోచింపచేసేదే...ఆనందింపజేసేదే. ఇదే మాయాబజార్ మాయ...కథ!

శ్రీకృష్ణుడిగా ఎన్.టి.ఆర్ పని

ఈ ఆలోచన అందరికీ వచ్చిం
ఈలపాట రఘురామయ్య, సి.యస్
అమర్‌నాథ్, సి.హెచ్ నారాయణరా
అందగాళ్లుండేవారు. వీరికి ఆటా,
వీరందర్నీ కాదని యన్.టి.ఆర్ ఎ
చిత్రానికి సహాయక దర్శకుడు కమ
పాత్రికేయుడు. సినిమాలపై గొప్ప
రాస్తుండేవాడు. ఆయన సునిశిత ప
గోఖలే చేత స్కెచ్ వేయించి..యన్.
ఎలావుంటాడో చూపించి...నాగిరెడ్డి
చక్రపాణిలను సమ్మోహనపరిచాడు
కమలాకర. లింగమూర్తి కూడా మం
భావుకుడు..మంచి జర్నలిస్టు. లింగ
మాటమీద ఎన్.టి.ఆర్‌లో ఏదో
సమ్మోహన శక్తి వుందని భావించేవా
కె.వి.రెడ్డి. ఆయన నమ్మకం వమ్ము
కాలేదు. మాయాబజార్ సినిమా
రిలీజయ్యింది. ప్రేక్షకులు బళ్లు కట్టు
మరీ వచ్చి చూశారు. చూసిన వాళ్లు
మళ్లీ చూశారు. మాయాబజార్ చిత్ర
శ్రీకృష్ణుడి(ఎన్.టి.ఆర్) ఫోటో ఇంటిం
వెలసింది. చివరికి శ్రీకృష్ణుడంటే
యన్.టీ.ఆర్ అన్నంతగా ప్రేక్షకుల
మనోఫలకాల మీద ముద్రపడిపోయ

మాయాబజార్ మాటలు...పాటలు..

మాయాబజార్ గొప్పదనం గు
అంత విషయం వుంది. మాటలు ర
ఆత్రేయ. ఎవరో ఒకరు ఏదో ఒక వ
ఎలా పుడతాయి? అలానే కంబలి,
అసమదీయులు, తసమదీయులు,
సందర్భోచితమైన సరసమైన మాట
మాయాబజార్‌లోని పింగళి మాటల

జార్‌కి 60 ఏళ్లు

ష్తున్న రోజులవి మాటలు
టున్న రోజులవి. ఆ
శి' తర్వాత ఆ 'కళ'కు
ణి' కాస్తా వాణిజ్యంగా
ు సినిమా బతికి
ున్న రోజుల్లో మూలా
్రో వున్న విజయ
ష్ణి,చక్రపాణి గార్లు
ల్లో వారి తపన ఒక్కటే
సినిమా చేసినా
కోవాలి. సరిగ్గా అదే
: మాయాబజార్.

కొస్తాడా?

. అప్పట్లో కృష్ణుడంటే
ఆర్ ఆంజనేయులు,
ు, వై.విరావు ఇత్యాది
ూటా, పాటా మూడూ తెలుసు
ం తెరమీదికొచ్చాడు. ఈ
ాకర కామేశ్వరరావు మంచి
ంచలనాత్మక సమీక్షలు
ిశీలనకి, సూక్ష్మదృష్టికి వెంటనే
ి.ఆర్ కృష్ణుడి వేషంలో

చి
మూర్తి

డు

పని
మళ్ళీ
లో
టా

ంది.

ించి ఓ పుస్తకమే రాయొచ్చు.
యడం మాటలు కాదంటాడు
ాట పుట్టించకపోతే మాటలు
ంబలి, తల్పం, గిల్పం,
ాహై నాయకులూ..ఇలా
ు పుట్టుకొచ్చాయి.
వెనుక చక్రపాణి గారి

హాస్యముంది. దీర్ఘసమాసాలుంటేనే అది పౌరాణిక సంభాషణం అని భ్రమలో మూల్గుతున్న రోజులు...ఆ ఛాందసపు భావాలని భాష తెంచుకొని రావాలి. నేలక్లాసు ప్రేక్షకుడికి చేరాలి. ఇదీ చక్రపాణిగారి వాదం. కృష్ణుడు, బలరాముడు, సుభద్ర, శశిరేఖ, అభిమన్యుడు ఇలా అందరూ సర్వజనరంజకమైన, సర్వజన ఆమోదయోగ్యమైన భాషని మాట్లాడారు. అందుకే థియేటర్లో సినిమా చూస్తున్న ప్రేక్షకులు కేరింతలు కొట్టారు. ఇప్పటికే మాయాబజార్ సినిమాని చూసి మైమరిచిపోతున్నారు. పింగళి మాటల మీద ఎంత శ్రద్ధపెట్టాడో, పాటల మీదా అంతే శ్రద్ధపెట్టాడు. ఇక స్వరసారథ్యం కోసం ముందుగా ఆ బాధ్యతని యస్.రాజేశ్వరరావుకి అప్పగించారు. రాజేశ్వరరావు అల్లి బిల్లి పిల్లలకు, 'విన్నావటమ్మా యశోదమ్మా చిన్న కృష్ణుడి వింతలు', 'చిన్నారి శశిరేఖ వర్ధిల్లవమ్మా', 'నీవేనా నను పిలచినది' నాలుగయిదు పాటలకు ట్యూన్ చేశారు. పాటలు ఓ మోస్తరుగా వున్నాయి. పాటలు చాలా చాలా బావుండాలి. కష్టపడి ప్రయత్నించండి' అని చక్రపాణిగారన్నారు. అందుకు రాజేశ్వరరావు కోపాన్ని బైటపెట్టకుండా..'అయ్యా! నేనేపని చేసినా కష్టపడే చేస్తాను. ఇంత కంటే ఎక్కువ కష్టపడలేను. మరొకరు కష్టపడేవార్ని పెట్టుకోండి!' అంటూ వెళ్లిపోయారు. ఆ తర్వాత ఘంటసాల వారిని సంప్రదిస్తే 'ఘంటసాల రాజేశ్వరరావు మిగతా పాటలూ పద్యాలకు స్వరరచన చేశారు. ఇవి ఘంటసాల మాధుర్యాన్ని సంతరించుకున్నాయి.

మార్కస్ బార్ట్లే మాయాజాలం

మార్కస్ బార్ట్లే, కె.వి.రెడ్డి గారితో బాగా ట్యూనయ్యాడు. ఆ రోజుల్లో ఎన్నో విజువల్ వండర్స్ చూపించాడు. ముఖ్యంగా ఘటోత్కచుడు ఎపిసోడ్ ఇప్పటికీ వండర్. స్పెషల్ ఎఫెక్ట్స్ లేవు. గ్రాఫిక్స్‌లేవు. కేవలం కెమేరాతో ట్రిక్‌వర్క్ చేసి ప్రచంచ తెలుగు ప్రేక్షకులందర్నీ అబ్బురపరిచాడు. దటీజ్ బార్ట్లే! బార్ట్లే పనితనానికి ఒక్క 'వివాహ భోజనంబు' పాట చాలు! అక్కినేని మాటల్లో..."మాయాబజార్'లో పేరుకి నేను రామారావు ప్రధాన పాత్రలు చేసినప్పటికీ నిజమైన హీరోలు సావిత్రి, యస్వీ రంగారావు. వీరిద్దరూ సినిమాలో దున్నేశారు. పాత్రలతో ఆడుకున్నారు. అందుకని ఫస్ట్ మార్కులు సావిత్రి యస్వీఆర్‌లకే దక్కుతాయి. తర్వాత రామారావు, ఆ తర్వాత నేను...ఇది నిజం!' అంటూ నిజం ఒప్పుకున్నాడు.

సావిత్రి యస్వీఆర్‌ల పరకాయ ప్రవేశం

అప్పటికే సావిత్రి గొప్ప నటిగా పేరుతెచ్చుకుంది. కె.వి.రెడ్డి సీను చెప్పేవారు. కళ్లు మూసుకొని వినేది. రెడీ టేక్ అనేది. ఆశ్చర్యం. ఒక్క టేకులో యూనిట్ అందరూ చప్పట్లు కొట్టేలా నటించేది. ఇది చూసి యస్‌వి రంగారావు తనవంతు వచ్చేసరికి

ఒళ్లు దగ్గరుంచుకొని నటించేవాడు. ఈ మాట స్వయంగా ఆయనే ఒప్పుకున్నాడు. సెట్‌లో సావిత్రి యస్వీఆర్‌లు పోటీపడి నటించేవారు. అది చూసి కె.విరెడ్డి కాలుమీద కాలువేసుకుని చొక్కా బటన్స్ రెండు విప్పి...కాలర్ పైకి ఎగదోసి 'పాస్' అనేవారు. కె.వి రెడ్డిగారు పాస్ అంటే ఈ రోజుల్లో జాతీయ అవార్డు వచ్చినంతగొప్ప.(ఈ రోజుల్లో దర్శకుల కాళ్లమీద పడిపోతున్నారు. అది వేరే విషయం) సావిత్రి శశిరేఖ పాత్రలోనే కాదు. ఘటోత్కచుడి పాత్రలోనూ పరకాయప్రవేశం చేసింది.

ముద్దుగా..బొద్దుగా..సెలయేటి గలగలల్లా నవ్వుతూ నిజంగా శశిరేఖ ఇలా వుంటుందేమో అనే భ్రమ కల్గించింది. ఇక యస్‌విఆర్ విషయానికొస్తే ఆయన ఆది నుంచీ ఇంగ్లీషు నటుల్ని ఇన్స్పిరేషన్‌గా తీసుకొనేవాడు. నేటివిటీ మనది. అభినయం ఇంగ్లీషు వారిది. షరాఫ్, షెల్లాక్‌ల నటన ప్రభావం యస్‌విఆర్ మీద చాలా వరకూ వుంది. శశిరేఖ, అభిమన్యు పాత్రలకు నటులు ప్రాణప్రతిష్ఠ చేసారు. ఈ సినిమా కలరింగ్ జగన్మోహనరావు చేసినప్పుడు గుమ్మడి ఎంత మురిసిపోయాడో...ఇప్పుడు ఎవరూ లేరు. సినిమా వుంది. మాయాబజార్ వుంది. ఇప్పటికి అరవై ఏళ్లు. త్వరలో సహస్ర పున్నముల దర్శనం చేసుకుంటుంది.

పూర్ణాయుష్షుతో శతమానంభవతి అనిపించుకుంటుంది.
ఎప్పటికీ నిత్య నూతనంగా వుంటుంది.
అందుకే అది మాయాబజార్ ...
ఆ మాయాబజార్‌కి షష్ఠిపూర్తి!
ప్రపంచవ్యాప్తంగావున్న తెలుగువారందరూ గర్వపడే సినిమా..
ఇంతటి గొప్ప దృశ్యకావ్యాన్ని అందించిన దర్శకనిర్మాతలు పూజ్యనీయులు.
తెలుగుజాతి కలకాలం దీన్ని గుర్తుంచుకుంటుంది...!!!

- ఇమంది రామారావు
9010133844

ఇదేంది నాన్న..!

మబ్బులో లేపావు
నిద్ర మత్తు వదల్లేదు
ముద్దుఆడావు,తలనిమిరావు
పొద్దు మీకి మిఠాయి తెస్తానన్నావు,ఆశపడ్డా!
పొద్దు పోయి చీకటివచ్చింది
తల్లి పక్షి గింజలను తెచ్చి బిడ్డల నోట్లో కుక్కుతుంది
కాని నీవు రాలేదు?
పనికి పోయి వచ్చిన అమ్మ
లాంతరు చేతపట్టుకొని
చంకన నన్ను ఎత్తుకొని పాదాలకు ముల్లు గుచ్చుకుంటున్న
ఓర్పుతో నడుస్తుంటే మా కనుగుడ్డులలో
తాగిపడి ఉన్న నీ రూపం దూరంగా...........ఇదేంది నాన్న!

- అంజన్ పల్లపోతు
9949642293

భేతాళ ప్రశ్న

పగిలిన చీకటి భాండపు ఛాయల్లో
నిరీక్షణలో నిండి బిగుస్తున్న
ఆలోచనా తలుపుల నుండి ఓర్పుతో నిట్టూర్పుతో
ఘనీభవించిన అశ్రువులతో తప్పించుకోలేనని తెలిసి
తప్పిపోతున్న వర్తమానాన్ని పట్టుకొని
కాలంతో బాటు పొడుగౌతున్న
అంతర్యపు లోతుల్ని దాటుకొని
చింతల్ని దాచుకొన్న చితుల్ని భుజానేసుకొని
దూరాలు పెరిగిన దగ్గరితనాల దారుల్లో
వ్యతిరేకదిశలో సమాంతరంగ పయనిస్తూ
పరస్పరం భేతాళ ప్రశ్నలమౌతూ
నీవు... నేను...

కళ్యాణదుర్గం స్వర్ణలత
9848626114

కవిత్వమ్

అమెరికా వెళ్ళొస్తాను

ముష్టి ఘాతం
దొమ్మి జగడం
కర్రలు వడిశెల
యుద్ధం మారింది!

చతురంగ బలాలు
కత్తులు ఖడ్గాలు
బాకులు బల్లేల
యుద్ధం మారింది!

విమానాలు ఓడలు
అటంబాంబులు
రాడార్లు రాకెట్లు
యుద్ధం మారింది!

మనిషి రంగు
రూపు
మాటపై
యుద్ధం మొదలైంది!

అన్యదేశస్థుల్ని
బహిష్కరిస్తూ
శాసనాల
యుద్ధం మొదలైంది!

మానవాళికి ఆంక్షలు
విధిస్తూ అమెరికా
శ్వేత జాతి వివక్ష
యుద్ధం మొదలైంది!

ఓటమే
ఫలితమని తెలిసినా
ప్రవాసులపై ప్రతీకార
యుద్ధం మొదలైంది!
శ్వేత సౌధం ముందు
నల్లజాతి ఒబామా
మార్టిన్ లూథర్‌ల నిరసన
యుద్ధం మొదలైంది!
మరణం ముంచుకొస్తే
కొడిగట్టిన దీపగంధం
నాసికకు అందదు
కంటికి కనపడదు!

- అడిగోపుల వెంకటరత్నమ్
9848252946

తొలి రోదసి మనిషి



➲ ఏప్రిల్ 12 1961లో ఈ రష్యన్ కాస్మొనాట్ అంతరిక్షంలోకి అడుగుపెట్టాడు.

➲ రెండవ ప్రపంచ యుద్ధం నాటి ఘటనలని ప్రచురించిన వార్తాపత్రికల కంటే గగారిన్ అంతరిక్ష ప్రవేశాన్ని ప్రచురించిన పత్రికల అమ్మకాలే ఎక్కువనేది ఓ నివేదిక.

➲ గగారిన్ అంతరిక్షంలోకి ప్రవేశించి ఇప్పటికి యాభై ఆరు సంవత్సరాలు.

➲ గగారిన్‌ని తొలిసారిగా అంతరిక్షంలోకి తీసుకెళ్ళిన వోస్టాక్-1 రాకెట్‌ని బైకనూర్ కాస్మోడ్రోమ్ నుంచి ఉదయం ఆరు గంటల ఏడు నిమిషాలకి ప్రయోగించారు. అతి వేగంతో అంతరిక్షంలోకి దూసుకెళుతున్న ఈ రాకెట్ గురుత్వాకర్షణ కారణంగా గ్రహం చుట్టూ పల్టీకొట్టి మళ్ళీ తిరిగి సోవియట్ గడ్డపైకి చేరుకుంది.

➲ మొట్టమొదటిసారి వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించడానికి పట్టిన సమయం ఒక గంటా నలభై అయిదు నిమిషాలు.



➲ సోవియట్ యూనియన్ ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత ఒక ప్రత్యేక దేశంగా ఉన్న కజకస్తాన్‌లో ఈ లాంచింగ్ సైట్ ఉంది.

➲ సోవియట్ ప్రచ్ఛన్న యుద్ధ సమయం నుంచి నేటి వరకు వోస్కోట్-1 ప్యాడ్ నుంచే కాస్మొనాట్స్ లాంచింగ్ నిర్వహిస్తున్నారు.

➲ ఎమ్‌ఐజి-15 యుటిఐ విమానంలో పైలట్‌గా ఉన్న యూరీ గగారిన్ ప్లేన్ యాక్సిడెంట్ కారణంగా మార్చ్ 27 1968లో మృతి చెందాడు.

➲ వ్యోమగాముల దినోత్సవాన్ని జరుపుకోవడం రష్యాలో ఒక వార్షిక వేడుకగా ఏప్రిల్ 12న ప్రారంభించారు.

➲ యూరీ గగారిన్ అంతరిక్షంలోకి ప్రవేశించిన మొట్టమొదటి కాస్మొనాట్.

➲ అంతరిక్షంలోకి ప్రవేశించే నాటికి యూరికి 27 ఏళ్లు. అప్పటికి తను సోవియట్ వైమానిక దళంలో పైలట్.

➲ దీర్ఘకాలం స్పేస్‌లో బసచేసిన కాస్మొనాట్ వలేరి పొలియాకొవ్. 1995లో మిర్ స్పేస్ స్టేషన్‌కి 438 రోజులు (14 నెలలు) దీర్ఘకాలిక మిషన్‌కి పనిచేసిన వ్యక్తిగా రికార్డు దక్కించుకున్నారు.

➲ కాస్మొనాట్స్ ఆహారంలో ఉప్పు, మిరియాలను అనుమతిస్తారు. అయితే వీటిని తీసుకోవాల్సింది ద్రవ రూపంలో మాత్రమే.

➲ భారత తొలి వ్యోమగామి రాకేష్ శర్మ పంజాబ్‌లో పుట్టి హైదరాబాద్‌లో చదివాడు.

➲ సోవియట్ ఇంటర్‌కాస్మోస్, ఇస్రో అంతరిక్ష కార్యక్రమంలో భాగంగా 1982 సెప్టెంబర్ 20న రాకేష్ శర్మను రోదసీ ప్రయాణానికి ఎంపికచేశారు. 1984 ఏప్రిల్ 2న సోయిజ్ టి-11 ద్వారా అంతరిక్షంలోకి చేరాడు. 'హీరో ఆఫ్ ది సోవియట్' పురస్కారాన్నీ అందుకున్నారు.

➲ దాదాపు రెండేళ్ల పాటు శిక్షణలో సుమారు పదిసార్లు ప్రత్యేక ట్యాంకుల్లో నీటి అడుగున స్పేస్ వాక్‌ను పోలిన నైపుణ్యాన్ని సాధిస్తారు.

➲ అంతరిక్షంలోకి మానవ ప్రయోగానికి ముందు వారి భద్రత దృష్ట్యా నవంబర్ 3 1957లో ఒక శునకాన్ని పంపించారు. ➲ కక్ష్యలోకి ప్రయోగించబడిన తొలి సజీవ జంతువుగా లైకా పేరు నమోదయ్యింది.

➲ లైకా కంటే ముందు 33 కుక్కలని ఉప కక్ష్య ప్రయోగాలకి ఉపయోగించారు.

➲ గురుత్వ కేంద్రంలో మార్పులని నిరోధించేందుకు వోస్టోక్ స్పేస్ క్రాఫ్ట్(అంతరిక్షాన్ని) ఒక క్యాప్సూల్ రూపంలో తయారుచేయబడింది.



కథ

ప్రోటోకాల్

ఆత్మకూరు కామయ్య

-7893129272

'మార్నింగు వాక్' కోసం ఉదయం ఆరింటికి రోడ్డు మీదికి పోయాను.

"రోజూ రొండుపూటలా పోకపోతే, పోతావు!' అని చెప్పాడు డాక్టరు గారు.

డాక్టరు గారు చెప్పినారని నాకు ప్రతిరోజూ రొండు పూటలా నడక వ్యాయామం తప్పని సరయింది, బతకడం కోసం. ఆ దినం ఎప్పటి లాగే పార్కు రోడ్డుకే పోదలచాను. రొండో క్రాస్ రోడ్డు మొదగాల ఆగాను, ఆయాసంతో.

కుడిచేతి వైపుకి చూసాను. ఆ వీధిలోనుంచి మాధవయ్య వొచ్చి కలుస్తుండడం పరిపాటి.

ఆ దినం మాధవయ్య ఇంటి ముందు షామియానా వేసుంది.

"ఏమయ్యుంటుంది? మాధవయ్య పోలేదు గదా? ఇరవై యేడేళ్ల నించీ పెన్షను తీసుకుంటున్నాడు. అయ్యో!' అనుకున్నాను.

'అక్కడ దాకా వెళ్లి చూస్తే తెలిసిపోతుంది. ఎందుకీ అనవసరపు మీమాంసలు' అనుకుని అటువైపుకి దారి మళ్లాను.

ఒక వంద మీటర్ల దూరం నడిచాను. షామియానా క్రింద పది వరసల కుర్చీలు వేసున్నారు. వరసకి పది కుర్చీలుంటాయి.

'పాపం మాధవయ్య!' అనవసరంగా చంపేశాను!' అనుకున్నాను. ఎందువలన?

మొదటి వరసలోని ఒక కుర్చీలో మాజీ రాజస్తాన్ జమీందార్ మాన్‌సింగ్ వలె ఠీవిగా కూర్చొని వున్నాడు మాధవయ్య.

తెల్లటి రామ్‌రాజ్ ధోవతి. పైన ఖద్దరు ఫుల్లు చేతుల చొక్కా చొక్కాకు బంగారు గుండీలు. మెడ చుట్టూ మువ్వన్నెల ఖద్దరు కండువా! కళ్లకు నల్ల చలవ కళ్లద్దాలు.

అతనికి 'రాజారావు బహద్దర్ మాన్ సింగ్' అనే పేరు కరెక్టు. ఏం చేద్దాం? ఆయనా నేనూ వుండేది రాజస్థాన్ రాష్ట్రంలో కాదు గదా! అందువలన ఆయన మాధవయ్య అయినాడు. నేను పిచ్చేశ్వరరావు నయినాను.

లాల్చీ... పైజమాలతో వరిచేలో పెట్టే దిష్టి బొమ్మ లాగా వున్న నన్ను చూసి నవ్వాడు మాధవయ్య. ఆయన నన్ను ఎగతాళి చెయ్యాలని నా రూపం చూసి నవ్వలేదు. నా పిచ్చి ఆలోచనలని గ్రహించి నవ్వాడని నా ఊహ!

కూర్చోమన్నట్టు సైగచేసి తనకుడి చేతి వైపున వున్న కుర్చీ చూపించాడు. నేను ప్రతి దరహాసం చేసి కూర్చున్నాను.

అలా కూర్చున్నాను. ఇలా వొచ్చేసింది అట్ట బుట్టలో కాఫీ. కాఫీ తాగి బుట్టపారేశాను పక్కనే వున్న ఈతపేళ్ల గంపలో.

మళ్లీ నా తలకాయలోని పురుగు తొలవసాగింది. మాధవయ్య పోలేదు. పాపం! ఆయన భార్య గానీ పోయిందా? ఆ దు:ఖం తాలూకు కన్నీళ్లు కనపడకుండా పాశ్చాత్యుల వలె చలవ కళ్లద్దాలు ధరించాడా మాధవయ్య?

ఛీ! ఛీ! పాడులోకంలో పాపిష్టి ఆలోచనలు నావి. అంత ఆరోగ్యంగా వుండే తల్లి ఆమె పోవడమేమిటి? పోతే యూ పీనాసి వెధవ పోవాలి గాని! మార్నింగ్ వాక్‌లో గానీ ఈ వెనింగ్ వాక్‌లో గానీ, ఏనాడైనా షర్బత్తు తాగడానికి, చెరుకు రసం తాగడానికి జేబులో చెయ్యి పెట్టి ఎరుగునా! ఎప్పుడూ నా జేబు వైపే చూస్తుంటాడు వీధి కుక్కలాగా.

ఆ తల్లి విశాలమైన నుదుట ఉదయిస్తున్న సూర్యుడంత కుంకుంబొట్టు పెట్టుకుంటుంది. ఆరవిరబూసిన పుచ్చ పువ్వు వంటి యిస్త్రీ ఖద్దరు చీర కట్టు కుంటుంది. అష్టలక్ష్ముల వలె వుంటుంది పాల సముద్రంలో లా ఆ ఆ సంసారంలో,' అలా అనుకుంటున్నాను. అనుకుంటున్న సమయంలో అన్ని వైపుల నుంచీ జనం వొస్తున్నారు. కాసేపట్లో కుర్చీలన్నీ నిండిపోయాయి.

మరి కాసేపటికి 'కుయ్ ! కుయ్' మంటూ బుగ్గ కార్ల బారు వొచ్చింది.

ఒక ఖరీదైన కార్లోనించి దర్జాగా ఒకాయన దిగాడు. ఆయన నేలమీద కాలు మోపాడో లేదో నేల యీనినట్టు ఆయన చుట్టూ మూగారు జనం. పోలీసాఫీసర్లతో సహా....

అప్పటికప్పుడు ప్రజలు! 'ప్రజలు' అనే

రాజకీయ పరిభాష. 'గౌ. మంత్రి వర్యులు పాప రూపారావు గారికీ జై! జై! జై' అంటూ అరవసాగారు.

"ఆ అరిచే వాళ్లలో చాలా మంది 'కాఫీ, టీలకి బదులు చీప్ లిక్కరు తాగొచ్చినట్టున్నారు. తాగుండకపోతే పరగడుపున్నే అంత ఆత్మీయంగా,అంత ఆవేశంగా అరవడం అయ్యే పనిగాదు."

ఇది నా తలకాయలోని పురుగు చేస్తున్న రొద.

మంత్రి చుట్టూ చేరిన వాళ్లు స్మార్ట్ ఫోన్లలో 'సెల్ఫీ' లు తీసుకుంటున్నారు. పోలీసులు వాళ్లని నెట్టేస్తున్నారు. మళ్లీ కొత్త వాళ్ళొచ్చి ముసురు కుంటూనే వున్నారు.

ప్రధాన మంత్రుల ఆంతరంగిక మందిరాల్లో వాళ్లు చుట్టూ వుండే వాళ్లని ఒకప్పుడు 'కాకస్' అన్నారు. ఇప్పుడు 'కోటరీ' అంటున్నారు.

టీవీల వాళ్లు ఇంకా ఏవేవో పేర్లు వార్తలు వొండి వొడ్డిస్తున్నారు. ప్రేక్షక వీక్షకులకి.

ఇక్కడికి మంత్రి గారితో పాటు వొచ్చిన యితర కార్ల వాళ్లు ఆయన గారి అనుయాయులు కొందరు. జెండాలు మోయడానికి వొచ్చిన వాళ్లు కొందరు. చీప్‌లిక్కరు తాగించగా జై కొట్టడానికి వొచ్చిన వాళ్ళు కొందరు.

ఆయన గారు మంత్రి గారు కావడానికి ముందు జరిగిన ఎన్నికలలో....ఎన్ని ...కలలో?

కంటూ ఒట్లేసిన వాళ్ళెందరుంటారో ఎన్నికల కమిషన్ వారికి గూడా ఎరకలేదనుకుంటా!

ఎలాగుంటది?

"ఇప్పుడుండేది ఈ.వీ.ఎం సిస్టం గదా! గెలిచిన వారు ఆ మెషీన్లను తిట్టరు. ఓడిన వారు తిడతారు. ఓటర్లని తిడితే తంతారు.మిషన్లని తిడితే అవి తిరిగి తిట్టలేవు.

మంత్రి గారి పైకి ప్రజలు ఎగబడుతూనే వున్నారు. కానిస్టేబుల్ కసురుతూనే వున్నారు.

ఇదంతా చూస్తుండగా, నాకు నా చిన్నప్పటి రాములోరి తిరనాళ్ల, అక్కడ పందేరం .. జ్ఞప్తి కొచ్చాయి.

మా వూళ్లో యేటేటా శ్రీరామనవమికి తిరనాళ్ళు చందాలేసుకొని,

తొమ్మిదో రోజు, ఏదో ఒక రోజున పంచాకజ్జాయంవూ, వొడపప్పూ, కొబ్బరి పలుకులూ, బెల్లం ముక్కలూ దేవళం దగ్గిర పందేరం చేసేవోళ్లు.

ఆ పందేరం పంచే పెద్దాయన పేరు చినకొండయ్య, పేరు చినకొండయ్యే గాని మనిషి అనకొండంత.

ఆయన సత్తుడీసులో పందేరం పెట్టుకొని ఎడం చెయ్యిని ఆకాశంలోకి లేపేవాడు శ్రీహరికోట నించి పి.యస్ ఎల్వీ రాకెట్టును లేపినట్టు!

దాన్ని అందుకోవడం ఎవరి తరం?

జనాలు....అనరాదు...భక్తులు ఎగబడే వోళ్ళు చిన కొండ అనకొండ మీదకి! కొందరు ఆయన వీపును అంటుకొని ఒక చేత్తో ఆయన భుజాన్ని పట్టుకొని అలాగ్గా రొండో చెయ్యి 'డీసు'లో పెట్టేసి అందిన కాడికి దోచుకునే వోళ్లు. దోపిడికీ కోటి రకాల దారులు 'చినకొండ మా వా...! అనీ, కొందరు చినకొండ చిన్నాయనా! అనీ బతిమి లాడి పెట్టించుకునే వోళ్ళు. మేం పిలకాయిలం గదా! మమ్మల్ని ఆ చినకొండ అనకొండ పట్టించుకునేవోడు గాదు. జోరీగల్లాగా 'నాకు! అంటూ అరిచే వోళ్ళం మేము! ఆ అరుపులకి తట్టుకోలేక అంతో యింతో యిదిలిచ్చే వాడు మా దోసిళ్లలో.

మామూలు రోజుల్లో అయితే ఆ చినకొండ అనకొండని చూసినా మంటే పిలకాయిలం వీధుల్లో నించి బడికి పారిపొయ్యే వాళ్లం.

అయ్యోరు మొట్టికాయిలేస్తే తలకాయ డిప్పలో నించి తల లోపలుండే మెదడుకి ఆ...దెబ్బలు తగిలేవి!

అయ్యోరు తిట్ట సాగిండంటే బండ బూతులు!..........!

ఆ తిట్లకి భయపడి బడెగ్గొట్టి వీధుల్లో తిరిగే పిలకాయిలు గూడా ఆ అనకొండని జూసినారంటే పరుగే! పరుగు... బళ్లోకి!

ఎందుకంటే ఆ అనకొండకి పిలకాయలంటే బలే ముద్దు. బుగ్గలు బట్టుకున్నాడంటే సోడా వుప్పేసిన పులిబొంగరాల మాదిరి పొంగిపోవాల్సిందే! చెవులు రెండూ పట్టుకొని మెలేస్తూ పైకి గాల్లోకి లేపినాడంటే... యమలోకం కనపడేదన్నమాట!

ఇప్పుడిదంతా ఎందుకొచ్చిందంటే, ఆ అనకొండ ...రాములోరి తిరనాళ్లలో చేసే పందేరం కోసం అప్పుడు భక్తులెగబడుతుణ్ణెట్టుగా ....యిప్పుడు మంత్రి గారు ఏం పందేరం చేస్తారో, యేమో గాని ప్రజలు ఎగబడసాగినారు.

పోలీసులు ఐదొందల మంది దాకా వొచ్చుండారు గాబట్టి జనాన్ని.... కాదు ప్రజలని

దూరదూరంగా తరిమి కొట్టినారు.

"ప్రియమైన ప్రజలారా! ఎక్కువ సేపు మాట్లాడే టైము లేదు. మన గౌ రోడ్ల మంత్రి పాపరూపారావు గారు వెంటనే యీ 'మర్రిచెట్టు టూ కాలవ కట్ట' సిమెంటు రోడ్డుకి శంకుస్థాపన చేస్తారు." అని ముగించాడా నాయికుడు ఉపన్యాసాన్ని.

ఇద్దరు కూలోళ్లు ఒక సిమెంటు కాంక్రీటున్న యినప 'టకారా'ని తీసుకొని మంత్రి గారి పాదాల చెంత పెట్టారు సవినయంగా.

ఒక చెంచా నాయికుడు తాపీ యిచ్చాడు మంత్రి గారికి. అక్కడ ముందుగానే అమర్చి వున్న నాలుగు ఇటుక రాళ్ల మధ్యలో రెండు తాపీల కాంక్రీటు వేశారు రోడ్ల మంత్రిగారు.

వెంటనే మరొక చెంచా నాయికుడు అక్కడనే మర్రి చెట్టు కిందున్న శిలాఫలకం ప్రజలకు ప్రదర్శనార్థం తెరతొలగించమని రిమోట్‌ను మంత్రి

గారికి యిచ్చాడు.

మంత్రి గారు రిమోట్ నొక్కారు.

కేకలు! ఈలలు! చప్పట్లు!!! ఆ అరుపులు మనుషుల్లోని లోపలి మనుషులవి! చప్పట్లు మార్మోగుతుండగా అప్పటి దాకా మౌనంగా మొదటి వరస కుర్చీలలో ఒక మామూలు కుర్చీలో కూర్చున్న స్థానిక ఎమ్మెల్లే కప్పగంతుల కాంతారావు బిగ్గరగా అరిచారు, అష్ట దిక్కులు అదిరి పోయేలా!

"ఏమండీ కలెక్టరు గారూ! మీరు ఐ.ఏ ఎస్సా? ఐదో తరగతా? మీకు 'ప్రొటోకాల్' అంటే యే విటో తెలుసా? నేను నియోజకవర్గ ప్రజాప్రతినిధిని. ఆ సంగతైనా నీకు తెలుసా? నాది అధికార పార్టీ కాక పోవచ్చు! శిలా ఫలకంలో నా పేరు రాండో స్థానంలో వుండాల.

నా పేరెక్కడుంది? లాస్టులో పారేశారు ఎంగిలి యిస్తరాకులాగా! దీనికి నే నొప్పుకోను! ఇక్కడే యీ చెట్టు కొందనే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాను." అంటూ ఎనభై అయిదేళ్ల తరవాత రెండు వేలా పదహారు ఏప్రిల్ నెలలో బెంగళూరులో మండిన మార్తాండుడిలా మండి పడ్డాడు ఎమ్మెల్లే.

వెంటనే మంత్రి గారొచ్చి ఎమ్మెల్లే భుజాల మీద చెయ్యేసి ఆప్యాయంగా

"ఎవరన్నారయ్యా!" నీది అధికార పార్టీ కాద"ని??

ఇంక మాట్లాడకు? నా కారెక్కు!" అని పలికి..కప్పగంతుల కాంతారావుని తీసుకెళ్లిపోయారు మంత్రి గారు.

"ఆ పాటికి ఆన్‌లైన్లో ఎమ్మెల్లే గారి విదేశీ బ్యాంకకవుంట్లో నిధులు జమ అయిపోయి ఉంటాయి" అన్నాడు మాధవయ్య.

ఆ మరునాడు నిన్నటి శిలాఫలకం స్థానంలో కొత్త శిలాఫలకం వెలిసింది. సదరు ఫలకంలో మంత్రి గారి పేరు క్రిందనే ఎమ్మెల్లే గారి పేరు బంగారు రంగు అక్షరాలతో మెరిసిపోతూ మురిపించింది మాధవయ్య గారికి తన ఇంటి కెదురుగా ఆ'దిమ్మ' వున్నందున.

ఆ నాట సయంకాలపు నడక కోసం వెళ్లాను నేను మాధవయ్య ఇంటికి.

"చూశావటోయ్! ప్రోటోకాల్ మారింది," అన్నాడు నాతో మాధవయ్య.

....

ఒక నెల తరువాత ఆ దారిన పోతూ పోతూ శిలాఫలకం వైపు చూశాను. అక్షరాలు కనిపించడం లేదు. కళ్ల జోడు మార్పించాలండీ! మాధవయ్య గారూ!" అన్నాను.

"ఈ జోడుకేమైంది? మాధవయ్య ప్రశ్న. 'శిలా ఫలకం మీదున్న అక్షరాలు బొత్తిగా కనపడ్డం లేదు," అన్నాను చింతిస్తూ. చింతించడం అక్షరాలు కనబడనందుకు కాదు. మళ్లీ డబ్బు ఖర్చవుతుందని....అద్దాలు మార్చాలంటే!

మాధవయ్య పగలబడి నవ్వసాగాడు.

నవ్వి నవ్వి ......చివరికి పది నిమిషాల తర్వాత ఆపాడు, ఆయాస పడుతూ.

"పిచ్చివాడా! నీ కళ్లజోడు బాగానే వుంది. ఆ ఫలకం మీది అక్షరాలను....అవిగో ఆ చెట్టు కిందున్న బర్రెలు.....ఉచ్చులు పోసి, పేడలు వేసి తోకలతో కొట్టి కనపడకుండా చేశాయి. అదీ సంగతి! అన్నాడు ముక్తాయింపుగా. "ఓటర్ల కంటే బర్రెలు తెలివైనవా?" అన్నాను నేను. "మరి" అన్నాడు మాధవయ్య.

"ఓటర్లకి ఐదేళ్లకొకసారి మాత్రమే వొస్తుంది అవకాశం. అప్పుడు ప్రయోగిస్తారు తమ ఆయుధాలను తమను మోసగించిన నాయకుల పైకి" అంటూ మళ్లీ నవ్వాడు మాధవయ్య. ✸

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

<u>మెయిల్ అడ్రస్:</u>

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

సృజన జయించింది

కరువు కారణంగా కటిక పేదరికాన్ని అనుభవిస్తున్న గ్రామాల గురించి వినే ఉంటాం.... పనిదొరక్క పట్టెడన్నం కోసం వేల మైళ్ల దూరం వలస బాట పడుతున్న గ్రామాల వ్యథలూ చదివే ఉంటాం. యాభై ఏళ్లుగా కరువుకాటకాలతో కొట్టుమిట్టాడుతోంది గుజరాత్‌లోని కచ్ ప్రాంతం. అయితే ఇక్కడ ప్రజలు కరువు పరిస్థితులకి కుంగిపోలేదు.. ఎంబ్రాయిడరీ వృత్తి ద్వారా అలాంటి విపత్కర పరిస్థితులని ధైర్యంగా ఎదుర్కొని స్వయంసమృద్ధితోపాటు సామాజిక అభివృద్ధికి తోడ్పడిన మహిళా చైతన్యం గురించి మీరూ తెలుసుకోండి.

వరుస కరువు పరిస్థితుల కారణంగా కచ్ ప్రాంతంలో తీవ్రమైన క్షామం ఛాయలు అలుముకున్నాయి. ఏళ్ల తరబడి కరువు కొనసాగుతుండడంతో అక్కడి ప్రజల చేతిలో చిల్లిగవ్వ కూడా లేకుండా పోయింది. పూట గడవడం కష్టతరమవడంతో మహిళలు వెట్టిచాకిరికి గురయ్యేవారు. బానిసలుగా దుర్భర జీవితాలని గడుపుతున్న అలాంటి ప్రాంతంలో మార్పుతెచ్చింది. కరువు సహాయక ప్రాజెక్టుగా ప్రారంభమైన సృజన్. గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో కరువు పరిస్థితులు ఇప్పటివి కావు వాటికి యాభై ఏళ్ల చరిత్రే వుంది. 1968 నాటి రాజకీయ అనిశ్చితి పరిస్థితులూ అక్కడి వారిపై తీవ్ర ప్రభావాన్నే చూపాయి. పట్టెడన్నం కోసం వెట్టి చాకిరికి బలౌతున్నారు. కొందరు ధనేటి శరణార్థి శిబిరంలో తలదాచుకుంటున్నారు. అలాంటి మహిళల జీవనంలో కరువు ఛాయల్ని తొలగించేందుకు కృషి చేస్తున్న యామి షరాఫ్‌కి శిబిరంలో చందాబేన్ అనే మహిళ దుస్తులు ప్రత్యేకంగా కనిపించాయి. పాత దుస్తులే అయినా వాటిపై ఎంబ్రాయిడరీ అల్లికలు కళ్లు తిప్పుకోనీకుండా చేశాయి. వాటికి ఆకర్షితురాలైన యామి ఆమెతో మాట కలిపింది. అప్పుడే చందాబేన్‌తోపాటు కచ్ ప్రాంతంలో మరి కొంతమందికి ఎంబ్రాయిడరీ వర్క్ వచ్చనే విషయం తెలిసింది. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి యామికి ఒక మంచి ఆలోచన తట్టింది. వెంటనే ఎంబ్రాయిడరీ వర్క్ తెలిసిన వారిని కలిసి కావాల్సిన వస్తువులు, కొన్ని చీరలనిచ్చి వాటిపై వర్క్ చేయమని ఇచ్చింది. అద్భుతమైన అల్లికలతో తీర్చిదిద్దిన వాటిని ముంబయిలో ప్రదర్శనకుంచారు. ఎక్కువ మందిని ఆకట్టుకున్న ఆ డిజైనర్ చీరలన్నీ అధిక ధరకే అమ్ముడయ్యాయి. కచ్ ప్రాంతంలో కరువు నివారణ ప్రాజెక్ట్‌గా ఏర్పడింది సృజన్. ఇద్దరు ముగ్గురితో మొదలైన ఈ ప్రాజెక్ట్‌లో అతితక్కువ కాలంలోనే ఒక బృందం ఏర్పడింది. ఈ మహిళలు ఎంబ్రాయిడరీ వర్క్ చేసిన దుస్తులకి నగరాల్లో మంచి ఆదరణ లభించింది. వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసింది. దుస్తులని మార్కెట్‌లో అమ్మడం కావాల్సిన వస్తువులని సమకూర్చడం అన్నీ దగ్గరుండి చూసుకునేది యామి. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకి వచ్చి మహిళలు ఎంబ్రాయిడరీ వర్క్‌ని నేర్చుకునేవారు. ఇక్కడ వారికి ఎంబ్రాయిడరీ శిక్షణ అందించడంతోపాటు నాణ్యమైన డిజైన్లని తయారుచేసేలా తర్ఫీదు ఇచ్చేవారు. సృజన్ గురించి తెలుసుకున్న మరికొందరు మహిళలు తమ ఆర్థిక స్థాయిని మెరుగు పరుచుకునేందుకు పని కల్పించమంటూ లేఖలు రాసేవారు. ఇక్కడ శిక్షణ తీసుకోవడం ప్రారంభించారు. పనిలో నాణ్యతతోపాటు వాటిని మార్కెట్ చేసుకునేందుకు తగిన మెళకువల్నీ నేర్పేవారు. తమ తమ నైపుణ్యాన్ని బట్టి ఒక్కొక్కరూ 3000 నుంచి 5000 రూపాయల్ని గడించడంతో క్రమంగా కచ్ ప్రాంతంలో కరువు పరిస్థితుల్లో మార్పు చేటుచేసుకుంది. ఎంబ్రాయిడరీ శిక్షణ ద్వారా సొంతగా పని మొదలు పెట్టిన మహిళలు కుటుంబానికి ఆసరాగా నిలిచారు. కొందరు సొంత ఖర్చుతో పశుపోషణని ప్రారంభించారు. ఓ కళ ద్వారా నాలుగు గోడల మధ్య ప్రారంభమైన కుటుంబ అభివృద్ధి ఇప్పుడు సామాజిక అభివృద్ధికి తోడ్పడుతోంది. పిల్లలను బడికి పంపుతున్నారు. మరుగుదొడ్లని నిర్మించుకుంటున్నారు. వ్యవసాయాన్ని మెరుగుపరుచుకున్నారు. మహిళా సాధికారతే కాదు ఆ గ్రామంలో ఆరోగ్యం నాణ్యమైన విద్యని అందుబాటులోకి తెచ్చింది సృజన్. ఈ సంస్థ ద్వారా ఇప్పటి వరకూ 120 గ్రామాలకి చెందిన దాదాపు 12 బృందాల మహిళలు శిక్షణ తీసుకున్నారు. వీరి నైపుణ్యాన్ని వివిధ ప్రాంతాలకి పరిచయం చేసేందుకు ప్రదర్శనలని నిర్వహిస్తారు. వీటితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగౌతున్న వివిధ హస్తకళల పునరుద్ధరణ సంరక్షణలో భాగంగా బనాయ్ ప్రాంతంలో 'లివింగ్ అండ్ లెర్నింగ్ డిజైన్ సెంటర్(ఎల్ఎల్‌డిసి)'ని ప్రారంభించింది సృజన్. ఇక్కడే ఒక క్రాఫ్ట్ స్టూడియోని కూడా ఏర్పాటు చేశారు. కచ్ ప్రాంతీయ హస్తకళల్లో తర్ఫీదునిచ్చే ఒక రోజు ప్రాజెక్టుల్లో ఎక్కువగా యువత భాగమవుతున్నారు. దీనికి ఎలాంటి పెట్టుబడీ అవసరం లేదు కావాల్సిందల్లా ఒక్క సృజన మాత్రమే అంటారు. శిక్షణ ఇచ్చే దిశగా పనిచేస్తోంది సృజన్ సంస్థ. కొన్ని సంవత్సరాలుగా కచ్ ప్రాంతంలో 23 వేల మంది మహిళల జీవితాల్లో మార్పుతేవడమే కాదు వారి మెరుగైన భవిష్యత్ ప్రణాళికలకు బాటలు వేస్తోంది సృజన్ సంస్థ.



- శర్వాణి

యాభైయేళ్ల కిందటి కథలు

పాత కథలను చదవడాన్ని ఇష్టపడే పాఠకుల కోసం తాజాగా వచ్చిన కథాసంపుటి దౌలత్ బేగం కథలు. మొత్తం 21 కథలున్న ఈ పుస్తకంలో అన్నీ ఆయా సందర్భాల్లో పత్రికల్లో ప్రచురితమైనవే. అప్పటికి స్త్రీవాద, ముస్లిం మైనారిటీవాద సాహిత్యం అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు కాబట్టి వాటి కొలమానాలతో ఈ కథలను పరిశీలించాల్సిన అవసరం లేదు. ఆ సమయంలో ఉన్న సమాజం ఎలాంటిదో ఈ కథల ద్వారా కొంత వరకూ ఊహించుకోవచ్చు. ఈ సంపుటిలో తొలి కథ 'అపోహ'. భార్యాభర్తల మధ్య, మరో మహిళ విషయంలో చాలా యేళ్ళుగా ఉన్న అపోహ ఎలా తొలగిపోయిందో ఈ కథలో వివరించారు. పేదరికంలో పుట్టిన ఒక బాలుడి దైన్య స్థితిని రచయిత్రి 'తీరని కోరిక' కథలో ఆవిష్కరించారు. లేఖా రూపంలో ఉన్న కథ 'వెలుగిచ్చిన చీకటి' ఈ సంపుటిలోని మంచి కథల్లో ఒకటి. మహిళల సమస్యలపై సున్నితంగా చర్చించిన కథ 'మనసిచ్చిన మగువ', మధ్యతరగతి జీవితాల్లో పరిస్థితుల ప్రభావం వల్ల లోపించే ఆలోచనారాహిత్యంపై కథ 'ఇంగిత జ్ఞానం'. కుటుంబాన్ని పరిమితంగా ఉంచుకోక పోతే వచ్చే కష్టాల గురించి రాసిన కథ 'నీలి నీడలు'. కుటుంబ బంధాల మధ్య గల అభిమాన గౌరవాలను వివరించే కథ 'పోయిన రత్నం' దొరికింది'. ఈ సంపుటిలో మిగిలిన కథలు 'మగువ మనసు, శాంతి, తన్ను మాలిన ధర్మం, వీడిన మబ్బు, తనదాకా వస్తే గానీ, ఓటమి, తీరిన కోరిక, తొలిరేయి, బతికిన చావు, నిరీక్షణ, తండ్రిలేని పిల్లవాడు, కన్నీటి బిందువులు, చావు చచ్చిపోయింది, గతి తప్పిన విధి' దేనికవే పాఠకులను చదివిస్తాయి. అయితే కథల్లోని వస్తువు, శైలి పాతవి కావడం వల్ల పాఠకులు ఆనాటి



పుస్తకంపేరు : దౌలత్ బేగం కథలు
రచన : దౌలత్ బేగం
పేజీలు : 166
వెల :100/-
ప్రచురణ :- తెలుగు రాష్ట్రాల్లోని నవచేతన, విశాలాంధ్ర, ప్రజాశక్తి, నవ తెలంగాణ బుక్‌హౌస్‌లు

రోజులను ఊహించుకొని చదివితే బాగున్నట్లనిపిస్తాయి. ఇదే విషయాన్ని రచయిత్రి కూడా ముందు మాటలోనే ప్రస్తావిస్తూ 'ఈ కథల్లోని ఆచార వ్యవహారాలు, సమాజంలోని అలవాట్లు, మనుషుల మనస్తత్వాలు, విలువలు, అన్నీ ఆనాటి కాలానికి సంబంధించినవే' అని స్పష్టం చేశారు. అందువల్ల ఎలాంటి పేచీ లేకుండా 1968కి ముందు రాసిన ఈ కథలను చదివేయొచ్చు.

- బెందాళం క్రిష్ణారావు

ఆహ్వానం

మీ కవితలు పంపాల్సిన చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4,
ఆకుల వారి వీధి, గవర్నర్ పేట,
విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్
:snehaweekly.praja@gmail.com

మధ్యతరగతి విహారం

మానవుడు తన జీవిత గమనంలో తాను సృష్టించుకున్న అద్భుత ప్రక్రియల్లో కథల స్థానం ప్రత్యేకమైంది. ఒక్కసారిగా అనేకులుగా జీవించడం కథల ద్వారానే సాధ్యమైంది. ఎప్పుడన్నా ఒక కథ చదివితే మనసుకు హాయిగా అనిపిస్తుంది. ఓ కొత్త ప్రాంతాన్ని సందర్శించినట్టూ, మన ఆత్మీయుల లాంటి మనుషులెందరినో పలకరించినట్టూ ఉంటుంది. విహారి కథలు అలాంటి ప్రయత్నమైతే చేశాయనే చెప్పాలి. మొత్తం 25 కథలు. ప్రతి కథలోనూ మీ పాతమిత్రుడో, దూరంగా ఉంటున్న బాబాయో, మావయ్యో, పోనీ మీకు మీరో ఎదురుపడుతూనే ఉంటారు. కథనాన్ని ఒక మోస్తరుగా నడిపించారు కానీ, బాగా రక్తికట్టించడంలో రచయత కాస్తంత వెనకబడ్డాడనే చెప్పాలి. కథలన్నీ ఒకే తరహాలో మూస పద్ధతిలో సాగటం వల్ల పాఠకుడికి కాస్తంత విసుగు పుట్టించే అవకాశం ఉంది.

మీరు సామాజిక అంశాలు, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వాతావరణం ఉన్న కథలను ఇష్టపడేవారైతే ఈ 192 పేజీల పుస్తకం మీకు కొంత వరకూ నచ్చుతుంది. ప్రయాణంలోనో, ఖాళీ సమయంలోనో విహారితో కాసేపు ముచ్చటించొచ్చు. పని మీద వెళ్తుంటే గవర్నమెంటాఫీసులో పరిచయమైన రాఘవరావు కొడుక్కి పెళ్లి సంబంధం



రచయిత :జే.యస్ మూర్తి (విహారి)
పుస్తకం పేరు : విహారి కథలు
పేజీలు : 191,
వెల :140/-
ప్రతులకు:నవచేతన పబ్లిషింగ్ హౌస్, హైద్రాబాద్.

చూసిన పేరు తెలియని కథానాయకుడు పేరు ఏమయ్యుంటుందా అని కొంత కాలం పాటు ఆలోచిస్తూనే ఉంటాం. ఆయన మనలో చాలా మంది మంచి నాన్నల్లా ఉంటాడు. మొదటి కథ వలయంలో మనకి పరిచయమవుతాడు.

మిమ్మల్ని ఎప్పుడన్నా పుస్తకం లేదనో, ఫీజు కట్టలేదనో బడికి రావొద్దన్నారా.. ఆ పరిస్థితిని ఎదుర్కొన్న ఒక చిన్న అమ్మాయి ఎదురుపడుతుంది. కొంచెం బాధ పెడుతుంది కూడా. చదువు కొందరికి నిత్యావసర వస్తువేం కాదు... అన్న రచయిత మాటలు సమాజ చిత్రానికి ఎదురుగా అద్దాన్ని పెట్టి చూపించాడా అన్నట్టు ఉంటుంది. ఈ కథలో చిన్నారి ఏడిపిస్తుంది. కథను మరింత అందంగా చెప్పుంటే బడికెళ్లే పిల్లలు ఎదురుపడ్డప్పుడల్లా ఆ చిన్నారి గుర్తొస్తూనే ఉంటుంది.

ఇంటి పేరు ఒక్కటే కథలో మీరంతా ఉన్నారు. మిమ్మల్ని అచ్చం మిమ్మల్నిలాగానే అక్కడ చూసుకోవచ్చు. రకరకాల యాసలతో గమ్మత్తుగా సాగుతూ.. బావుంటుంది. ఈ పుస్తకంలోని మిగతా కథలకూ, ఈ కథకూ కాస్త తేడా ఉంది. ఈ కథలో విహారి కలం పదును మెరుగ్గా ఉందనిపిస్తుంది.

కాసేపు కాలంతో ప్రయాణం చేస్తూ, ఖాళీ సమయాన్ని కొన్ని కథలతో నింపుకోవాలి అంటే విహారి కథలతో కలిసి నడవండి. మీకు నచ్చే పాత్రలు కొన్నైతే కచ్చితంగా పరిచయమవుతాయి.

- సిద్ధార్థ కట్టా

తమలపాకు రసం



కావాల్సిన పదార్థాలు

టమాటాలు-2
తమలపాకులు-4
జీలకర్ర-1టేబుల్ స్పూన్
మిరియాలు-4
వెల్లుల్లి రెబ్బలు-3
నీరు-2 1/2 కప్పులు
పసుపు-చిటికెడు
చింతపండు- కొద్దిగా
నూనె-1టేబుల్ స్పూన్
ఉప్పు-1టేబుల్ స్పూన్
కరివేపాకు రెబ్బలు-4, ఎండు మిర్చి-1

తయారుచేసే విధానం

ముందుగా మిక్సీ జార్ తీసుకుని తమలపాకు ముక్కలు, జీలకర్ర, మిరియాలు, వెల్లుల్లి రేకలు వేసి బ్లెండ్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక మందపాటి పాత్రలో నీరు పోసి స్టౌపై వుంచాలి. అందులో టమాటా ముక్కలు, చింతపండు, పసుపు, కొత్తిమీర, ఇంగువ, ఉప్పు వేసి 10 నిమిషాలు మరగనివ్వాలి. టమాటా ముక్కలు ఉడికిన తర్వాత ముందుగా బ్లెండ్ చేసి పెట్టుకున్న వెల్లుల్లి ముద్దను ఈ మిశ్రమంలో వేసి బాగా కలుపుకోవాలి. మూడు నిమిషాలు మరగనిచ్చి స్టౌపై నుంచి పాత్రని తీసేయాలి. ఇప్పుడు ఒక చిన్న ప్యాన్ తీసుకుని అందులో నేనె, ఆవాలు, ఎండుమిర్చి ముక్కలు, కరివేపాకు రెబ్బలు వేసి పోపు సిద్ధంచేసుకోవాలి. ముందుగా మరిగించి పక్కన పెట్టుకున్న రసంలో ఈ పోపుని వేసి బాగా కలపాలి. చివరిగా కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే టమాటా తమలపాకుల రసం రెడీ!

పోండు రసం

కావాల్సిన పదార్థాలు

చింతపండు-నిమ్మకాయంత
కందిపప్పు-5 టీస్పూన్లు
వెల్లుల్లి రేకలు-4
పసుపు-1టీ స్పూన్
ఎండుమిర్చి-3
పచ్చిమిర్చి-2
బెల్లం-1టేబుల్ స్పూన్
ఇంగువ-చిటికెడు
కరివేపాకు రెబ్బలు-8
నూనె-1టేబుల్ స్పూన్
ఆవాలు-1టీ స్పూన్
ఉప్పు-తగినంత
నీరు -రెండు కప్పులు

తయారుచేసే విధానం

ముందుగా వేడినీటిలో చింతపండును వేసి 20 నిమిషాలు వుంచాలి. ఒక మందపాటి పాత్ర తీసుకుని అందులో చింతపండు రసం, రెండు కప్పుల నీరు, కందిపప్పు వేసి బాగా వుడికించాలి. అందులో వెల్లుల్లి రేకలు, మిరియాలు, జీలకర్ర వేసి రెండు నిమిషాలు మరగనివ్వాలి. తర్వాత ఎండు మిర్చి, పచ్చి మిర్చి తరుగు, పసుపు, బెల్లం, ఇంగువ, కరివేపాకు రెబ్బలు వేసి పది నిమిషాలపాటు మరగనిచ్చి స్టౌపై నుంచి దించేయాలి. ఇప్పుడు ఒక పాన్‌లో పోపు వేసుకుని ముందుగా తయారుచేసి పెట్టుకున్న రసంలో వేసి బాగా కలుపుకోవాలి. కొత్తిమీరతో గార్నిష్ చేసి రసంపై కొద్దిసేపు మూత పెట్టివుంచాలి. అన్నంతో లేదా సూప్‌లా కూడా పోండు రసాన్ని తీసుకోవచ్చు.

కమలాతో రసం

కావాల్సిన పదార్థాలు

కమలా రసం-1కప్పు
కమలా తొక్కలు-గుప్పెడు
చింతపండు -నిమ్మకాయంత
కందిపప్పు-1/4కప్పు
టమాటా-1
కొత్తిమీర తరుగు-1 కప్పు
నూనె-1టేబుల్ స్పూన్
ఇంగువ-కొద్దిగా
ఆవాలు-1/2 టీ స్పూన్
ఉప్పు-సరిపడా

తయారుచేసే విధానం

ముందుగా చింతపండుని వేడినీళ్లలో నానబెట్టి గుజ్జుతీసి పక్కనపెట్టుకోవాలి. ఒక మందపాటి పాత్రలో కమలారసం, చింతపండు రసం, కప్పు నీరు, టమాటా ముక్కలు, కరివేపాకు రెబ్బలు వేసి తక్కువ మంటపై 10నిమిషాలపాటు మరగనివ్వాలి. తర్వాత ఈ మిశ్రమంలో కందిపప్పు, రెండు కప్పుల నీటిని చేర్చి ఐదు నిమిషాలు మరగనివ్వాలి. స్టౌపై నుంచి పాత్రని దింపి కొత్తిమీర తరుగు వేసి మూతపెట్టాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసి వేడెక్కిన తర్వాత ఆవాలు, కొన్ని కమలా తొక్కలు వేసి వేయించాలి. ఇప్పుడు ఇంగువ కూడా చేర్చి రెండు నిమిషాల తర్వాత ఈ మిశ్రమాన్ని రసంలో వేసి బాగాకలుపుకోవాలి. కమలా ఫ్లేవర్‌తో వుండే ఈ చారుని వేడి వేడి అన్నంతో రుచిచూడండి.



కనిపెడదాం

కొందరు వ్యోమగాములు స్పేస్‌లోకి ప్రవేశించిన ఈ చిత్రంలో మనింట్లో వాడుకునే కొన్ని వస్తువులూ దాగున్నాయి. పక్కనున్న బొమ్మల ఆధారంగా అవెక్కడున్నాయో కనిపెట్టండి.



జతచేద్దాం

ఇక్కడ నాలుగు వరుసల్లో కొన్ని బొమ్మలని ఉంచాం. ఒక్కో వరుసలో ఒక బొమ్మ భిన్నంగా ఉంది. అదెక్కడుందో కనిపెట్టండి.

నేర్చుకుందాం

పిల్లలూ! మీకు బొమ్మలేయడమంటే భలే ఇష్టం కదూ... మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ ముందుగా స్కూటర్ బొమ్మని ఎలా వేయాలో ఇక్కడిచ్చారు. జాగ్రత్తగా మీరూ ప్రయత్నించండే.





పదాలు గుర్తించండి

పిల్లలూ! మీకు తెలిసిన కొన్ని స్నాక్స్ పేర్లను ఇక్కడుంచాం! పక్కనున్న బొమ్మల ఆధారంగా పైనున్న అక్షరాల పట్టికలో అవెక్కడున్నాయో గుర్తించి పెన్నుతో మార్క్ చేయండి.



జతచేద్దాం

ఇక్కడ కొన్ని బొమ్మలని ఇచ్చాం. అయితే మీరు చేయాల్సిందేంటంటే ఒక్కో బొమ్మనీ వాటి సరైన బొమ్మతో జతచేయాలి.



అతికిద్దాం

చింటూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. ఒక పక్షి బొమ్మని కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. ఇక్కడిచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.



లిటిల్ మాస్టర్



మంచి బ్యాట్స్‌మెన్.

పిల్లలూ! మీలో చాలామందికి క్రికెట్ అంటే ఎంతో ఇష్టం కదా... క్రికెట్ మ్యాచ్‌ల కోసం టి.వి సెట్లని అంటి పెట్టేసుకునే పిల్లల్లో మంచి బౌలర్, బ్యాట్స్‌మెన్, విక్కీలు వుండే వుంటారు. ఇలాంటి క్రీడలో ఓ బుడతడు మాత్రం నాలుగేళ్లకే బ్యాటు పట్టి క్రికెట్ పాఠాలు నేర్చుకుంటున్నాడు. అతనెవరో కాదు డిల్లీకి చెందిన షయన్ జమాల్. ఢిల్లీలోని హమాదార్ పబ్లిక్ స్కూల్‌లో యూకేజి చదవుతున్న జమాల్ తోటి పిల్లలందరూ అమ్మనాన్నలు కొనిచ్చిన బొమ్మలతో ఆడుకుంటుంటే ఇతను మాత్రం స్కూల్ గ్రౌండ్‌లో మ్యాచ్ ప్రాక్టీస్ చేసేస్తున్నాడు. ఏదో సరదాగా బ్యాట్ పట్టుకున్నాడనుకున్నారట అక్కడి వారందరూ. కానీ మ్యాచ్ మొదలవగానే సిక్సర్లతో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. అప్పుడు తెలిసింది అసలు సంగతి. పాఠశాల స్థాయిలో నిర్వహించే అండర్-12 క్రికెట్ పోటీల్లో పాల్గొనున్న జమాల్ జట్టు సభ్యుల్లో నాలుగేళ్లకే స్థానం సంపాదించుకున్నాడని. ఇక జమాల్‌పై ప్రశంసల వర్షం కురిపించారందరూ. తన పాఠశాల అండర్ -12 క్రికెట్ బృందంలో జమాల్ ప్రస్తుతం ప్రముఖ క్రికెట్ కోచ్ ఉత్తమ్ భట్టాచార్య దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడు. జమాల్‌కి తొలి క్రికెట్ కోచ్ తన తండ్రే. స్థానిక క్రికెట్ క్లబ్‌లో మంచి ఆటగాడిగా పేరుంది. మూడేళ్ల వయసులో టీవీ ముందు చేరి క్రికెట్ మ్యాచ్‌ని తీక్షణంగా గమనిస్తున్న షయన్ ఆసక్తిని గమనించిన తండ్రి తనని బ్యాట్ పట్టించి చిన్న చిన్న మెళకువలు నేర్పించేవాడట. ఆ తర్వాత స్కూల్‌లోనూ తన క్రికెట్ ప్రాక్టీస్ మొదలైంది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెండుల్కర్ కంటే చిన్న వయసులో ఈ క్రీడలోకి ప్రవేశించిన ఈ బుడతడు అండర్ -12 పోటీల్లో విజయంతో పాటు క్రికెట్‌లో రాణించాలని ఆశిద్దాం.

ఆధారాలు

అడ్డం

1. బురదలో పుట్టిన అందమైన పుష్పం (3)
3. శంకలలో పాత్ర (3)
7. ఉలి (2)
8. రెండు పదాల కలయిక (3)
9. తండ్రికి తండ్రి (2)
13. దండు (4)
14. పెల్లగించు మరో రకంగా అటు నుండి (4)
16. కుడి నుండి వస్తుధర్మం (2)
17. గర్భవతులకు చేసే వేడుక (3)
18. అటు నుండి చివర (2)
21. వసంత ఋతువు (3)
22. పెళ్లికి ఇంటి ముందు వేసేది (3)

పదవికాసం - 57

కూర్పు: రావెళ్ల

✿	1	2		✿	3	4		✿
5	✿		✿	6	✿		✿	✿
7		✿	8			✿	9	10
	✿	11	✿		✿	12	✿	
13				✿	14			
	✿		✿	15	✿		✿	
16		✿	17			✿	18	
✿	✿	19	✿		✿	20	✿	
✿	21			✿	22			✿

నిలువు

2. చెవి (2)
4. ఫలం పొందడం (2)
5. వాల్తేరు (6)
6. దుమ్ముగాలి కలిస్తే (3)
10. కార్య భారం మోయు (6)
11. కాపురం (3)
12. సమాప్తి (3)
15. రుతువుల్లో ఒకటి (3)
19. ఒక పండు (2)
20. విద్వాంసుడు (2)

సుడోకు

6	2			3		1	8	
	4							2
7		1						
8		3	1					9
		6			2	7		
	1		8			4	3	
9	3			1				7
5			6				4	
				8		2		

గతవారం జవాబులు

4	3	9	2	7	6	1	5	8
8	1	5	9	3	4	6	7	2
2	6	7	5	8	1	9	3	4
7	9	2	6	1	5	8	4	3
1	4	3	7	9	8	2	6	5
5	8	6	4	2	3	7	9	1
3	5	8	1	6	7	4	2	9
6	2	4	8	5	9	3	1	7
9	7	1	3	4	2	5	8	6

1 త	లం	2 బ్రా	లు	✿	3 ముం	4 దు	మా	5 ట
ల	✿	హ్మ	✿	6 శ్రా	✿	ర్గం	✿	పా
7 పె	ద్ద	✿	8 శ్రా	వ	ణం	✿	9 పా	క
ట్టు	✿	10 శా	✿	కం	✿	11 స	✿	ట్టు
✿	12 బం	ధ	కం	✿	13 శ్రీ	వా	రు	✿
14 తి	✿	నం	✿	15 మొ	✿	రి	✿	16 కీ
17 రు	తి	✿	18 రా	క	డ	✿	19 పా	ట
ప	✿	20 పా	✿	రం	✿	21 సం	✿	కా
22 తి	రు	గ	లి	✿	23 రు	బ్బు	రో	లు

జంతువులన్నీ చెట్టెక్కితే..

జంతు రాజ్యమంతా ఓ చెట్టెక్కితే ఎలా ఉంటుందో ఈ 'ట్రీ ఆఫ్ లైఫ్' (జీవ వృక్షం)ను చూస్తే తెలుస్తుంది. ఫ్లోరిడాలోని యానిమల్ కింగ్‌డమ్ పార్కులో ఉందీ చెట్టు. దూరం నుంచి అది ఓ సాధారణ వృక్షంలానే తోస్తుంది. కానీ దగ్గరికెళితే సింహం, పులి, ఏనుగు, రాకాసి బల్లి, సాలీడు ఇలా అనేక జీవాల రూపాలు దాని మీద కనిపిస్తాయి. ఏకంగా 400 రకాల జంతువులని దీనిపై చెక్కారు. ఇది నిజం చెట్టు కూడా కాదు. కృత్రిమంగా 145 అడుగుల ఎత్తున దీన్ని నిర్మించారు. ఆకుల నుంచి బెరడు వరకు ప్రతిదీ నిజమనే భ్రమ కలుగుతుంది. జీవం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది కానీ దీనికి 756 భారీ కొమ్మలు, 7891 చిన్న కొమ్మల్ని, 1,02,583 ఆకుల్ని కృత్రిమంగానే అమర్చారు. ఒక్కో ఆకు అడుగు కన్నా పెద్దగానే ఉంటుంది. తుఫానులాంటిదొచ్చినా తట్టుకునే విధంగా దీనిని ఏర్పాటు చేశారు.













ఆంగ్లో - ఇండియన్‌ల ఊరు



డెహ్రాడూన్, ముస్సోరీల మధ్య ఓ హిల్‌స్టేషన్ ఉంది. అది ఈ రెండు పర్యాటక ప్రాంతాల్ని మరింత అందంగా అంతెత్తు నుంచి చూపించే వ్యూపాయింట్. కానీ ఆ గ్రామంలోను మరో వ్యూపాయింట్ ఉంది. అదేంటంటే ఆ ఊరు ఒకప్పుడు కేవలం వేల్స్‌కు చెందినవారిదే. శానటోరియంగా ఇక్కడ చిన్న టౌన్‌షిప్ మొదలై అలా అది వారి మనసు దోచేసింది. తమ సొంత దేశంలో తిరుగుతున్న ఫీలింగ్ కలిగి లాండోర్ అని తమ గ్రామం పేరు పెట్టుకున్నారు. బ్రిటిష్‌రాజ్‌లో భారతీయ రాజకుమారులకు కూడా ఇక్కడ చోటులేదు. ఇప్పుడు మాత్రం అలా లేదులెండి. ఇంకా అక్కడ వేల్స్ భాష, యాస కనిపిస్తుంది. భవన నిర్మాణాలు, రోడ్లు అన్నీ కూడా ఆ పాత వేల్స్ గ్రామ సీమను తలపిస్తాయి. ఇప్పటికీ ఇక్కడకు విదేశీయులు ముఖ్యంగా వేల్స్‌వాసులు, అమెరికన్ విద్యార్థులు వచ్చి హిందీ నేర్చుకుని వెళుతుంటారు. పక్షులతోను కళకళలాడే ఈ ప్రాంతంలో ఏడాది పొడవున 350 జాతుల పక్షుల్ని చూడొచ్చు. ప్రముఖ రచయిత రస్కిన్‌బాండ్ అంటే ముస్సోరీ గుర్తొస్తుంది కానీ న్యాయంగా అయితే లాండోర్‌నే జ్ఞాప కం చేసుకోవాలి. ఆంగ్లో-ఇండియన్ల గ్రామంగాను దీన్ని పిల వొచ్చు. అమెరికానా టౌన్ అని పిలిచేందుకు ఇక్కడి ప్రత్యేకతే కారణం. ఎక్కువ మంది అమెరికన్లు ఇక్కడకు వస్తుండటమే కాక వారి సంస్కృతినీ పంచుకున్నారు. అమెరికన్లకు ఇష్టమైన పీనట్ బటర్‌ను ఇక్కడ నుంచి ఎగుమతి చేస్తుంటారు. ఇక్కడి ఇళ్లకూ హాలీవుడ్, అలోహా, రోనోకె అని పేర్లుంటాయి. ఆస్ట్రేలియా తొలి నవలాకర్తగా పిలిచే జాన్ లాంగ్ సమాధి ఇక్కడ ఉంది. ఆయన ఇక్కడే చివరి రోజులు గడిపాడు. ముస్సోరీకి ఉన్న పేరు ఈ ప్రాంతాన్ని దాచిపెట్టేసింది. కానీ ముస్సోరి కన్నా ఇది 300 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఈ రెండింటినీ కలిపే పర్వత రాణి అని పిలు స్తారు కానీ ముస్సోరీనే బాగా హైలెట్ అయిపోయింది. కానీ ఇదీ ఓ గొప్ప పర్యాటక ప్రాంతమే ముఖ్యంగా వేసవి విడిదికి మంచి ప్రదేశం.



Check List

Book Number	KNSR02B164	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Moenika	Cutting By	Mouni
Scanned By	Pradhya.	Pages	29